



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక







హైదరాబాద్   సంపుటి : 01   సంచిక : 170,   ఎడిటర్,భీముడు నాయక్   పేజీలు : 12,  వెల రూ. 1,  శనివారం - 27- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## అర్హులైన అందరికీ తల్లికి వందనం పథకం



అమ రావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన సీబీఎస్ఈ, టోఫెల్ అమలుపై ఏపీ సర్కార్ కీలక ప్రకటన చేసింది. సీబీఎస్ఈ, టోఫెల్ మంచి చెడులపై లోతుగా అధ్య యనం చేసి, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే తమ నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. గత ప్రభుత్వం సీబీఎస్ఈ, టోఫెల్ విధా నాలను హడావుడిగా తెచ్చి అమలు చేసిందని, అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్నద్ధంగా లేరని ఆయన గురువారం విలేకరులతో తెలిపారు. ఈ నేప థ్యంలో వాటి అమలుకు సంబంధించి మంచి చెడులపై అధ్య యనం చేశాకే ఓ నిర్ణయానికి వస్తామని ఆయన తెలిపారు. అనంతరం తల్లికి వందనం పథకం గురించి మాట్లాడుతూ.. అర్హులైన అందరికీ తల్లికి వందనం పథకం వర్తించేలా మార్గ దర్శకాలు రూ పొందిస్తున్నామని స్పష్టం చేశారు.

# ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు...

- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు
- సేవల రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది
- ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడ
- నేడు ఆర్థిక శాఖపై శ్వేతపత్రంలోని అంశాలను సభకు వివరించిన వైనం

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా

నాడు విభజన సమయంలో ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడ్నించే సమస్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరాబాదులో ఉండిపోయాయని వివరించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని అంశాలు ఇప్పటికీ పరిష్కారం చేసుకోలేకపోయామని చంద్రబాబు

శ్వేతపత్రంలోని అంశాలను ఆయన సభకు వివరించారు. నాడు విభజన సమయంలో ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే





సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడ్నించే సమస్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరాబాదులో ఉండిపోయాయని వివరించారు.

మిగతా..2లో

2లో

## నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్.. మరో 30 వేల పోస్టుల భర్తీ



హైదరాబాద్: తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ లో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు ఇవాళ శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ , అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను

## జగన్... దొంగ ఏడుపులు, నంగిమాటలు వద్దు...
# ధైర్యం ఉంటే అసెంబ్లీకి రా!



వివరాలు 2లో..

## పాత పన్ను విధానంలో ఎందుకు మినహాయింపు లేదు?



ఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 23న మోదీ 3.0 తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆమె అనేక పెద్ద ప్రకటనలు చేశారు. ఇందులో పన్ను రేటులో మార్పులు, స్టాండర్డ్ డిడక్షన్ పెంచారు. ఆమె కొత్త పన్ను విధానంలో ఈ మార్పు చేశారు. అయితే పాత పన్ను విధానంలో

# ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం పంపింగ్ స్టార్ట్ చేయకుంటే...!

- రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్న కేటీఆర్
- కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయడం లేదని ఆరోపణ
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు అని వ్యాఖ్య



వివరాలు 2లో..

హైదరాబాద్ : ఆగస్ట్ 2వ తేదీలోపు కాళేశ్వరం పంపింగ్ స్టార్ట్ చేయక పోతే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంపులను స్టార్ట్ చేస్తామని బీఆర్ఎస్ మిగతా..2లో

## కేరళలో మళ్ళీ వెలుగులోకి మెదడు తినే అమీబా..



ఢిల్లీ : కేరళలో మళ్లీ అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ వ్యాధి కేసు వెలుగులోకి వచ్చింది. కన్నూరులోని తాలిపరానికి చెందిన మూడున్నరేళ్ల బాలుడికి అమీబిక్ మెదడువాపు వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. ప్రస్తుతం చిన్నారి కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోంది. పుదుచ్చేరిలోని ల్యాబ్‌లో నిర్వహించిన పీసీఆర్ పరీక్షలో వ్యాధి నిర్ధారణ అయింది. పరియారం వైద్య కళాశాలలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షలో చిన్నారి అమీబిక్ మెదడువాపు వ్యాధితో బాధపడుతున్నట్లు తేలింది. అయితే చిన్నారి మందులకు రెస్పాండ్ అవుతుందని వైద్యులు చెబుతున్నారు.

అమీబిక్ ఎన్సెఫాలిటిస్ అంటే ఏమిటి?

అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్, అమీబిక్ ఎన్సెఫాలిటిస్ అని కూడా పిలుస్తారు. మిగతా..2లో

# మన భద్రతా బలగాల్లో ఎప్పుడూ యువ రక్తం

- అగ్నిపథ్ స్కీంపై విపక్షాల విమర్శలకు దీటుగా బదులిచ్చిన ప్రధాని మోదీ
- శుక్రవారం 25వ కార్గిల్ విజయ్ దివస్
- డ్రాస్ సెక్టార్లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ
- దేశ రక్షణ అంశాలపై విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆగ్రహం
- అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయంటూ వ్యాఖ్యలు



2లో




ఢిల్లీ : లడఖ్ లోని డ్రాస్ సెక్టార్లో నిర్వహించిన 25వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై ధ్వజమెత్తారు. అగ్నిపథ్ స్కీంపై విమర్శలు

## మీ రేవంతన్నగా మీకోసం నేను అండగా ఉన్నాను... నిరసనలు వద్దు



- నిరుద్యోగులు మంత్రులు, అధికారులను కలవాలని సూచన
- తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకమన్న రేవంత్ రెడ్డి
- బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చామన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ : నిరుద్యోగులు నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని, మంత్రులు, ఉన్నతాధికారులను కలవాలని, మీ రేవంతన్నగా

# రాష్ట్రానికి ఉన్న మొత్తం అప్పు ఇదే: జగన్





అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ నేడు తాడేపల్లిలో ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అంటేనే వంచన, తప్పుడు ప్రచారం అని అభివర్ణించారు. అందుకే ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణ బడ్జెట్ అయితే... ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలన్నింటిని చూపించాల్సి

2లో

- ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- ఏపీ అప్పులు రూ.9.74 లక్షల కోట్లు అని ప్రకటన
- అదే సమయంలో తాడేపల్లిలో జగన్ ప్రెస్ మీట్
- రాష్ట్ర అప్పులపై వివరణ
- ఏపీకి ఉన్న మొత్తం అప్పులు రూ.7.48 లక్షల కోట్లు అని వెల్లడి

## కేసీఆర్ స్థానంలో ఉండి ఉంటే రాజకీయాలకు గుడ్‌బై చెప్పేవాళ్లం



- ప్రజలు చీల్చి చెండాడితేనే ఒక్క ఎంపీ సీటూ గెలవలేదన్న మంత్రి
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని జోస్యం
- బీఆర్ఎస్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని ఆగ్రహం

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో బడ్జెట్‌ను

## మదనపల్లె ఘటనపై వేగం పుంజుకున్న విచారణ



- మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దగ్ధం ఘటన
- విచారణ జరుపుతున్న సీఐడీ, పోలీసులు
- గత ఐదురోజులుగా పోలీసుల అదుపులో ఆర్డీవోలు మురళి, హరిప్రసాద్
- ఫోన్ కాల్ డేటా పరిశీలిస్తున్న సీఐడీ అధికారులు, పోలీసులు

అమరావతి: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల ఫైళ్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ అంశంలో కుట్ర కోణం ఉందన్న వాదనలతో ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. డీజీపీ, సీఐడీ చీఫ్,

## నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్..
# మరో 30 వేల పోస్టుల భర్తీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ విపత్తు నిర్వహణ , అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసు కుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య , వ్యవసాయా నికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యో గాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యో గాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# అర్హులైన అందరికీ తల్లికి వందనం పథకం

మొదటి పేజీ తరువాయి

సీబీఎస్ఈ, టోఫెల్ మంచి చెడులపై లోతుగా అధ్య యనం చేసి, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే తమ నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. గత ప్రభుత్వం సీబీఎస్ఈ, టోఫెల్ విధా నాలను హడావుడిగా తెచ్చి అమలు చేసిందని, అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్నద్ధంగా లేరని ఆయన గురువారం విలేకరులతో తెలిపారు. ఈ నేప థ్యంలో వాటి అమలుకు సంబంధించి మంచి చెడులపై అధ్య యనం చేశాకే ఓ నిర్ణయానికి వస్తామని ఆయన తెలిపారు. అనంతరం తల్లికి వందనం పథకం గురించి మాట్లాడుతూ.. అర్హులైన అందరికీ తల్లికి వందనం పథకం వర్తించేలా మార్గ దర్శకాలు రూ పొందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద లబ్ధి చేకూరుస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నందున అడ్మిషన్లు పెంచడం, నాణ్యమైన విద్య అందించడంపై వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధివిధానాలను పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పుకొచ్చారు.

### ఏపీ సర్కార్ కీలక ప్రకటన..
### పీజీ వైద్యవిద్యలో ఇన్‌సర్వీస్ కోటా సీట్ల తగ్గింపు

నీట్ పీజీ ద్వారా ఇన్‌సర్వీస్ కోటాలో కేటాయించే సీట్ల సంఖ్య తగ్గిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం (జులై 25) ఉత్తర్వులు జారీ చేసింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ అనస్థీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషాలిటీల్లో 15 శాతం, నాన్-క్లినికల్ కేటగిరీ విభాగాల్లో 30 శాతం సీట్లను మాత్రమే భర్తీ చేస్తామని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ ఉత్తర్వులను 2024-25 విద్యా సంవత్సరంలో అమలుచేస్తామని వివరించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి స్పెషాలిటీల వారీగా భర్తీ చేసే సీట్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను ప్రకటిస్తామని ఉత్తర్వుల్లో తెలిపింది. క్లినికల్ విభాగంలో 15 శాతం, నాన్-క్లినికల్ విభాగంలో 30 శాతం మించకుండా సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొంది. అలాగే పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు పదేళ్లపాటు విధిగా ప్రభుత్వ సర్వీసులో పనిచేయాల్సి ఉంటుందని తెలిపింది. ఒప్పందంలో పేర్కొన్న ప్రకారంగా వ్యవహరించని వైద్యుల అర్హత సర్టిఫికెట్లను రద్దు చేసే అధికారం యూనివర్సిటీకి ఉంటుందని, అంతేకాకుండా అటువంటి వారికి రూ.50 లక్షల వరకు జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించింది.

## జగన్... దొంగ ఏడుపులు, నంగిమాటలు వద్దు...
# ధైర్యం ఉంటే అసెంబ్లీకి రా!

అమరావతి: ఏపీలో ఎన్నికల అనంతరం 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ జగన్ ఆరోపిస్తున్నాడే తప్ప, ఆ చనిపోయిన వాళ్ల పేర్లు ఎందుకు వెల్లడించలేకపోతున్నారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ అసెంబ్లీకి రాకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. "రషీద్ అనే వ్యక్తి చనిపోతే అతడి ఇంటికి వెళ్లాం అని చెప్పుకుంటున్నారు... ఎవరీ రషీద్? చంపినవాడెవడు? చచ్చినవాడెవడు? వాళ్లు ఒకప్పుడు ఏ పార్టీలో ఉన్నారని అడుగుతున్నా. మొన్నటి వరకు మీ పార్టీలో ఉన్నారా, లేదా? సరే అది అయిపోయింది... 36 మంది చనిపోయారని గవర్నర్ వద్దకు వెళ్లావు... ఆ 36 మంది పేర్లు ఇవ్వండి. రషీద్ అనే వ్యక్తిని చంపినవాళ్లను అరెస్ట్ చేశాం. నీకు ధైర్యం ఉంటే, నీకు సిగ్గుంటే, నిజాయతీ ఉంటే ఆ పేర్లు ఇవ్వు... గతంలో నువ్వు చంపిన వాళ్ల పేర్లు నేనిచ్చాను... ఇప్పుడు వాళ్లపై కూడా చర్యలు తీసుకుంటా... మళ్లీ ఆ కేసులన్నీ ఓపెన్ చేస్తాం... ఇవాళ నువ్వు చెబుతున్న వాటిపై కూడా నేను చర్యలు తీసుకుంటా... సిద్ధమా? అని సవాల్ విసురుతున్నా. మాయ మాటలు మాట్లాడకు... దొంగ ఏడుపులు వద్దు... నంగి మాటలు వద్దు. తప్పు చేస్తే మా పార్టీ వాళ్లను కూడా శిక్షిస్తానని చెప్పాను. ప్రజాస్వామ్యం అంటే రాజకీయ ముసుగులో తప్పుడు ఆరోపణలు చేయడం కాదు. ఆ ముసుగు తీస్తాం... నేరస్తులను నేరస్తులుగానే చూసే విధానానికి శ్రీకారం చుడతాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాత పన్ను విధానంలో ఎందుకు మినహాయింపు లేదు?

మొదటి పేజీ తరువాయి

ఆమె అనేక పెద్ద ప్రకటనలు చేశారు. ఇందులో పన్ను రేటులో మార్పులు, స్టాండర్డ్ డిడక్షన్ పెంచారు. ఆమె కొత్త పన్ను విధానంలో ఈ మార్పు చేశారు. అయితే పాత పన్ను విధానంలో మినహాయింపు ఇవ్వలేదు. పాత పన్ను విధానంలో మినహాయింపు ఎందుకు లేదో తెలుసుకుందాం. ఈ బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించే బడ్జెట్ అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం అన్నారు. ఆదాయపు పన్ను రేటు, స్టాండర్డ్ డిడక్షన్ తగ్గించడం ద్వారా మధ్యతరగతి వారికి ఊరట లభించిందన్నారు. దీంతో పాటు విద్యార్థులకు ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలపై సబ్సిడీ కూడా ప్రకటించారు. అటువంటి పరిస్థితిలో ఇది పెద్ద ఉపశమనం.

### పాత పన్ను విధానంలో ఎందుకు మినహాయింపు లేదు?

పన్ను మినహాయింపుపై ఒక ప్రశ్నపై ఆర్థిక మంత్రి మాట్లాడుతూ, కేవలం పన్ను మినహాయింపు ఇవ్వడం ద్వారా, మేము పెద్ద రిలీఫ్ ఇవ్వడం లేదని, కానీ అన్ని రకాలుగా ఉపశమనం ఇస్తున్నామని అన్నారు. పన్నులు తగ్గించాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నాం. పాత పన్ను విధానంలో పన్నులు తగ్గించడం సరికాదని అన్నారు. అందుకే మేము కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చాము. అలాగే భవిష్యత్తులో మినహాయింపులను పెంచడం కొనసాగిస్తాము అని అన్నారు. ప్రజలు పన్ను బాధ్యతను నెరవేర్చాలని అన్నారు. ఎక్కువ మంది పన్నులు చెల్లించాలని అన్నారు. దీని కోసం, టిడిఎస్ ,టిసిఎస్ వంటి వాటిని ప్రవేశపెట్టారు. ఎందుకంటే మీరు దీన్ని క్లెయిమ్ చేయడానికి వెళ్లినప్పుడు మీరు పన్ను నెట్‌లోకి వస్తారు. పన్ను పరిధిలోకి రాని వారు చాలా మంది ఉన్నారని, అయితే ఖరీదైన కార్లు, విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేసే వారు చాలా మంది ఉన్నారని అన్నారు. మీరు బాగా సంపాదిస్తున్నట్లయితే పన్నులు చెల్లించడం ద్వారా దేశం పట్ల మీ కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఆర్థిక మంత్రి అన్నారు.

# ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం పంపింగ్ స్టార్ట్ చేయకుంటే...!

మొదటి పేజీ తరువాయి

50 వేల మంది రైతులతో వచ్చి తామే పంపులను స్టార్ట్ చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం వారు బీఆర్ఎస్ ప్రతినిధులు కన్నెపల్లి పంప్ హౌస్‌ను పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు అన్నారు. కానీ ప్రస్తుతం పంటల సాగుకు నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటి సమస్య లేకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీరు నింపాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలలోపు పంప్ హౌస్‌ను ప్రారంభించాలని అల్టిమేటం జారీ చేశారు. అగస్ట్ 2 లోపు జలాశయాల్లో నీటిని నింపాలన్నారు. గోదావరిలో నీరు ఉన్నప్పటికీ ప్రభుత్వానికి నీరిచ్చే మనసు లేదన్నారు. కాళేశ్వరం జలాల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. పంప్ హౌస్ ఆన్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంజినీర్లు చెప్పారన్నారు.

# ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు...

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా శ్వేతపత్రంలోని అంశాలను ఆయన సభకు వివరించారు. నాడు విభజన సమయంలో ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడ్నించే సమస్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరాబాదులో ఉండిపోయాయని వివరించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని అంశాలు ఇప్పటికీ పరిష్కారం చేసుకోలేకపోయామని చంద్రబాబు చెప్పారు. "రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉండడం వల్ల ఆదాయం తక్కువ. సేవల రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళితే, ఏపీకి వ్యవసాయం వచ్చింది. ఏ ప్రభుత్వానికైనా వ్యవసాయ రంగంలో ఆదాయం తక్కువగా ఉంటుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తలసరి ఆదాయం రూ.95 వేలుగా ఉంది. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. 2014లో వ్యవసాయం ఏపీలో 33 శాతం, తెలంగాణలో 19 శాతం ఉండేది. 2014లో పరిశ్రమలు ఏపీలో 23 శాతం ఉంటే, తెలంగాణలో 19 శాతం ఉన్నాయి. 2014లో సేవల రంగం ఏపీలో 44 శాతం ఉంటే, తెలంగాణలో 61 శాతానికి విస్తరించింది. ఒక్క హైదరాబాద్ వల్లనే సేవల రంగంలో రెండు రాష్ట్రాల మధ్య 17 శాతం తేడా నెలకొంది. ఇక, రాష్ట్రానికి పోలవరం జీవనాడి వంటిది. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు నీరందుతుంది. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉండడం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళుతుంది. రూ.1167 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం చేకూరింది. విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కడప ఎయిర్ పోర్టులు అభివృద్ధి చేశాం. కాకినాడ సెజ్ కు 8 వేల ఎకరాల భూమి సేకరిస్తే, గత ప్రభుత్వ హయాంలో అంతా మార్చేశారు. రాష్ట్రంలో 8 లక్షల మందికి పైగా నైపుణ్య శిక్షణ ఇచ్చాం. కానీ, 2019 తర్వాత తప్పుడు పాలనతో పరిస్థితి తారుమారైంది. అస్తవ్యస్త విద్యుత్ కొనుగోళ్ల విధానం ద్వారా రూ.12,250 కోట్ల మేర అదనపు భారం పడింది. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7 వేల కోట్ల నష్టం వాటిల్లింది. రూ.9,750 కోట్ల మేర ఖనిజ సంపదను దోచుకున్నారు. 101.16 ఎకరాల మడ అడవులను ధ్వంసం చేస్తే, ఎన్జీటీ రూ.5 కోట్ల జరిమానా వేసింది. పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోగా... అమరావతి, పోలవరం, శక్తి ఉత్పాదన రంగంలో కాంట్రాక్టులు రద్దయ్యాయి. ప్రభుత్వ అసమర్థత కారణంగా ఒక్క విద్యుత్ రంగంలోనే 1.29 లక్షల కోట్ల నష్టం వచ్చింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆయకట్టు నిర్ధారణలో జాప్యం కారణంగా రూ.45 వేల కోట్లు, డ్యామేజీలు, మరమ్మతులతో మరో రూ.4,900 కోట్లు, జల విద్యుత్ ఉత్పాదనలో జాప్యం కారణంగా రూ.3 వేల కోట్లు నష్టం వాటిల్లింది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు వ్యతిరేక విధానం అవలంబించారు. మేం కేటాయించిన 227 ఎకరాల భూములను ఉపసంహరించుకుని, పరిశ్రమలను తరిమేశారు. మా హయాంలో 5 లక్షల కోట్లతో పరిశ్రమలు పనులు ప్రారంభించాయి. 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇచ్చాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి బడ్జెట్ లో 34 శాతం ఖర్చు చేశాం. కానీ వీళ్లు అధికారంలోకి వచ్చాక పన్నులు విపరీతంగా పెంచేశారు. విద్యుత్ చార్జీలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, ఇసుక రేట్లు పెంచారు, పెట్రోల్ ధరలు పెంచారు, చివరికి చెత్త మీద కూడా పన్ను విధించారు. ఇవాళ్టికి రాష్ట్ర అప్పు రూ.9.74 లక్షల కోట్లు. ఇంకా కొన్ని లెక్కలు రావాల్సి ఉంది. తవ్వేకొద్దీ శవాలు బయటపడుతున్నట్టు అప్పులు బయటికొస్తున్నాయి. తలసరి అప్పు రూ.74,790 నుంచి రూ.1,44,336 పెరిగింది. మరోవైపు ఆదాయం 13.2 శాతం నుంచి 9.5 శాతానికి పడిపోయింది. తలసరి ఆదాయం తగ్గింది, తలసరి అప్పు పెరిగింది. మరి డీబీటీ అన్నారు కదా... ఎక్కడికి కొట్టుకుపోయింది? ఎందుకు అప్పు చేయాల్సి వచ్చింది? పేదవాడికి ఉపయోగపడాల్సిన కార్యక్రమాలు చేయలేదన్న విషయం ఈ గణాంకాల ద్వారా చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ చంద్రబాబు వివరించారు.

# రాష్ట్రానికి ఉన్న మొత్తం అప్పు ఇదే: జగన్

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అంటేనే వంచన, తప్పుడు ప్రచారం అని అభివర్ణించారు. అందుకే ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణ బడ్జెట్ అయితే... ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలన్నింటిని చూపించాల్సి వస్తుందని, అందుకే 7 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు గోబెల్స్ సిద్ధాంతాన్నే నమ్ముకున్నారని, చంద్రబాబు చెప్పిందే ఎల్లోమీడియాకు వేదం అని, చంద్రబాబు ఏం చెబితే అదే ఎల్లో మీడియా రాస్తుందని విమర్శించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని నమ్మిస్తారని, ఆ తర్వాత తమ అజెండా అమలు చేస్తారని వ్యాఖ్యానించారు. "ఇటీవలే మనందరికీ మొదటి స్టోరీ పరిచయం చేశారు. అదేంటంటే... రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిన పరిస్థితిలో ఉంది అనేదే ఆ స్టోరీ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్లే తాను రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోతున్నాడట. రాష్ట్రం నిజంగానే ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందా అనే వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మీడియా కూడా బాధ్యతగా వ్యవహరించి, వాస్తవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందనే వాదనను చంద్రబాబు మీడియా సమావేశాల్లోనూ, గవర్నర్ ప్రసంగంలోనూ తీసుకొచ్చాడు. ఎన్నికల దగ్గర నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఊదరగొడుతున్నది ఏంటంటే... రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందట. ఓవైపు రూ.14 లక్షల కోట్లు అప్పు ఉందని చెబుతూనే, మరోవైపు సూపర్-6 పథకాలు అన్నారు, సూపర్-7, సూపర్-10 అన్నారు. దేనికదే ప్రత్యేకంగా ప్రచారం చేసుకుంటూ వచ్చారు. చివరికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు. ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలందర అడుగు తున్నారు. దాంతో, ఎన్నికల్లో తాను చెప్పిన రూ.14 లక్షల కోట్ల అప్పు అంశాన్ని గట్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం వచ్చింది. అందుకే మళ్లీ గోబెల్స్ ప్రచారం మొదలు పెట్టాడు. కానీ వాస్తవం చెప్పాలంటే... అక్కడ రూ.14 లక్షల కోట్ల అప్పు నిజంగానే ఉందా? ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత లేనిది ఉన్నట్టు ఎలా చెప్పగలడు? బడ్జెట్ పత్రాల్లో ఇవన్నీ చూపించక తప్పదు కదా. కానీ, అవన్నీ చూపించలేని పరిస్థితి వచ్చేసరికి చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నాడు. ఇప్పటికే రెండుసార్లు రివ్యూ అన్నాడు, అధికారుల ట్రాన్స్ ఫర్ అన్నాడు... చివరికి గవర్నర్ ప్రసంగానికి వచ్చే సరికి రూ.14 లక్షల కోట్లను కాస్తా రూ.10 లక్షలకు తగ్గించాడు. ఆ రూ.10 లక్షల కోట్ల విషయంలో అయినా గవర్నర్ తో నిజాలు చెప్పించాడా అంటే అదీ లేదు. ఓసారి నిజంగా రాష్ట్రంలో అప్పుల పరిస్థితి ఎలా ఉందో పరిశీలిద్దాం. నేను చెప్పేవన్నీ ఆర్బీఐ, కాగ్, స్టేట్ బడ్జెట్ డాక్యుమెంట్లలోని వివరాలు. చంద్రబాబు అనే వ్యక్తి గవర్నర్ తో



కూడా అబద్ధాలు చెప్పించాడు, శ్వేతపత్రం పేరుతో మరీ అబద్ధాలు ఆడుతున్నాడు. జూన్ నెల వరకు తీసుకుంటే ఏపీ ప్రభుత్వం నేరుగా చేసిన అప్పు రూ.5.18 లక్షల కోట్లు. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.1,18,051 కోట్ల అప్పు ఉంటే... 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రూ.2,71,798 కోట్ల అప్పు ఉంది. జూన్ లో మా పాలన ముగిసే సమయానికి ప్రభుత్వ అప్పు రూ.5.18 లక్షల కోట్లుగా ఉంది. వాటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ రుణాలు రూ.1.06 లక్షల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ లేని రుణాలు రూ.1.23 లక్షల కోట్లు ఉన్నాయి. మొత్తమ్మీద పూర్తిస్థాయిలో రాష్ట్ర అప్పులు చూస్తే రూ.7.48 లక్షల కోట్లు" అని జగన్ వివరించారు.

# మన భద్రతా బలగాల్లో ఎప్పుడూ యువ రక్తం

మొదటి పేజీ తరువాయి

25వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై ధ్వజమెత్తారు. అగ్నిపథ్ స్కీంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు దీటుగా బదులిచ్చే ప్రయత్నం చేశారు. దేశ రక్షణ, భద్రత వ్యవస్థకు సంబంధించిన సున్నితమైన అంశంపై విపక్ష నేతలు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. "మన భద్రత బలగాలకు అవసరమైన సంస్కరణలకు అగ్నిపథ్ స్కీం ఒక ఉదాహరణ. మన భద్రతా బలగాల్లో ఎప్పుడూ యువ రక్తం నిండి ఉండాలని, ఏ సమయంలో అయినా యుద్ధానికి సర్వసన్నద్ధంగా ఉండాలని అనేక దశాబ్దాలుగా చర్చలు, వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ దేశాల సైనికుల సగటు వయసు కంటే భారత సైనికుడి సగటు వయసు ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించే అంశం. దీనిపై అనేక కమిటీలు చర్చించాయే కానీ, ఏ ప్రభుత్వం కూడా సరైన చర్యలు తీసుకోలేదు. అగ్నిపథ్ స్కీం ద్వారా మేం ఈ సమస్యకు పరిష్కారం తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా భారత సైన్యంలో యువరక్తం పొంగిపొర్లుతుంది... అన్నివేళలా యుద్ధానికి సిద్ధంగా ఉంటుంది. కానీ, దురదృష్టవశాత్తు కొందరు వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించి దీనిపై రాద్ధాంతం చేస్తున్నారు. ఇలా విమర్శలు చేసేవాళ్లందరూ కూడా రక్షణ రంగ వ్యవస్థల్లో జరిగిన కుంభకోణాల్లో ఉన్నవారే. ఈ కుంభకోణాలే మన భద్రతా బలగాలను బలహీనంగా మార్చేశాయి. భారత వాయుసేన అధునాతన ఫైటర్ జెట్లను సమకూర్చుకోవాలని ఎన్నడూ కోరుకోని వ్యక్తులు కూడా వీళ్లే. దేశీయ యుద్ధ విమానం తేజాస్ ప్రాజెక్టును మూలన పడేయాలని భావించింది కూడా వీళ్లే. డబ్బును ఆదా చేయడానికే ప్రభుత్వం ఈ అగ్నిపథ్ స్కీం తీసుకువచ్చిందని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. వీళ్లని నేను ఒక్కటే అడుగుతున్నా... సైనికుల పెన్షన్ అంశం 30 ఏళ్ల తర్వాత తెరపైకి వచ్చింది. మేమే ఈ అంశాన్ని ఎందుకు తలకెత్తుకున్నాం? తర్వాత వచ్చే ప్రభుత్వాలు చూసుకుంటాయిలే అని వదిలేయొచ్చు కదా! కానీ మేం అలా చేయలేదు... ఎందుకంటే రక్షణ దళాలు అంటే మాకు గౌరవం ఉంది, వారి నిర్ణయం పట్ల మాకు గౌరవం ఉంది. దీన్ని మేం రాజకీయంగా భావించలేదు కాబట్టి చిత్తశుద్ధితో ఈ అంశాన్ని పరిశీలనకు తీసుకున్నాం. మా వరకు దేశ భద్రతకే ప్రథమ ప్రాధాన్యత" అని మోదీ స్పష్టం చేశారు.

# మీ రేవంతన్నగా మీకోసం నేను అండగా ఉన్నాను... నిరసనలు వద్దు

మొదటి పేజీ తరువాయి

ఆందోళనలు చేయాల్సిన అవ సరం లేదని, మంత్రులు, ఉన్నతా ధికారు లను కలవాలని, మీ రేవంతన్నగా మీ కోసం నేను అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకంగా మారిందన్నారు. నిరుద్యోగులు పదేళ్లు ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూశారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆలోచనలు వినడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పాసింగ్ ఔట్ పరేడ్ పూర్తి చేసుకున్న వారందరికీ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ క్షణంలో మీ తల్లిదండ్రుల గుండె ఉప్పొంగుతుందన్నారు. అగ్నిమాపక శాఖ అంటే జీతం కోసం చేసే ఉద్యోగం కాదని... విపత్తును జయించే సామాజిక బాధ్యత అన్నారు. గ్రామాల్లో యువత తల్లిదండ్రులను సరిగ్గా చూడటం లేదని తన దృష్టికి వస్తోందని, దయచేసి మీకు రెక్కలు వచ్చాక కుటుంబాన్ని విడిచిపెట్టి వెళ్లవద్దని కోరుతున్నానని సూచించారు.

# మదనపల్లె ఘటనపై వేగం పుంజుకున్న విచారణ



మొదటి పేజీ తరువాయి

ఈ అంశంలో కుట్ర కోణం ఉందన్న వాదనలతో ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. డీజీపీ, సీఐడీ చీఫ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మదనపల్లె ఘటనపై దృష్టి కేంద్రీకరించారు. కాగా, ఫైళ్ల దగ్ధం ఘటనలో విచారణ వేగం పుంజుకుంది. మదనపల్లె డీఎస్పీ కార్యాలయంలో అనుమానితుల విచారణ నేడు కూడా కొనసాగింది. సీఐడీ అధికారులు, పోలీసులు పలువురు అనుమానితులను విచారించారు. ట్రాన్స్ కో సిబ్బందిని పిలిపించి ఆరా తీశారు. ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ డీఎస్పీ కార్యాలయంలో విచారణ తీరుతెన్నులను సమీక్షిస్తున్నారు. గత మూడ్రోజులుగా రెవెన్యూ శాఖపై సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా కొద్దిసేపటి కిందటే మదనపల్లె నుంచి విజయవాడ బయల్దేరి వెళ్లారు. కాగా, ఆర్డీవోలు మురళి, హరిప్రసాద్ గత ఐదురోజులుగా పోలీసుల అదుపులో ఉన్నారు. సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్, వీఆర్ఏ రమణయ్య కూడా పోలీసుల అదుపులోనే ఉన్నారు. రెవెన్యూ సిబ్బంది, అనుమానితుల ఫోన్ కాల్ డేటాను సీఐడీ అధికారులు, పోలీసులు పరిశీలిస్తున్నారు.

# కేసీఆర్ స్థానంలో ఉండి ఉంటే రాజకీయాలకు గుడ్‌బై చెప్పేవాళ్లం

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామని కేసీఆర్ చెబుతున్నారని, అసలు ఆయనను ప్రజలు చీల్చి చెండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేకపోయారన్నారు. ఏడు స్థానాల్లో డిపాజిట్ కూడా దక్కలేదన్నారు. ఆయన స్థానంలో తాను సహా ఎవరు ఉన్నా... రాజకీయాలకు గుడ్‌బై చెప్పేవారమన్నారు. ఎనిమిది నెలలుగా ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు నడిచినప్పటికీ అసెంబ్లీకి మాత్రం రాలేదన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతున్నట్లుగా తమకు సమాచారం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. విలీనం వంద శాతం ఉంటుందని అభిప్రాయపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే ఆ పార్టీ అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బీజేపీది కుర్చీ బచావో ప్రభుత్వమని విమర్శించారు. నీతి అయోగ్ సమావేశాన్ని దక్షిణాది రాష్ట్రాలు బహిష్కరిస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో పెద్ద మొత్తంలో అప్పులు చేసిందని విమర్శించారు. వారు చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తోందన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రస్తుత బడ్జెట్ అత్యుత్తమమైనదన్నారు. గాడి తప్పిన రాష్ట్ర బడ్జెట్‌ను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దపీట వేశామన్నారు. దక్షిణ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత దక్కిందన్నారు. కేంద్రం సహకరించకపోయినప్పటికీ అత్యుత్తమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగితే కేసీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించామని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడైనా ఇలా కేటాయించిందా? అని మంత్రి ప్రశ్నించారు.

# కేరళలో మళ్ళీ వెలుగులోకి మెదడు తినే అమీబా..

ఢిల్లీ : కేరళలో మళ్లీ అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ వ్యాధి కేసు వెలుగులోకి వచ్చింది. కన్నూరులోని తాలిపరానికి చెందిన మూడున్నరేళ్ల బాలుడికి అమీబిక్ మెదడువాపు వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. ప్రస్తుతం చిన్నారి కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోంది. పుదుచ్చేరిలోని ల్యాబ్‌లో నిర్వహించిన పీసీఆర్ పరీక్షలో వ్యాధి నిర్ధారణ అయింది. పరియారం వైద్య కళాశాలలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షలో చిన్నారి అమీబిక్ మెదడువాపు వ్యాధితో బాధపడుతున్నట్లు తేలింది. అయితే చిన్నారి మందులకు రెస్పాండ్ అవుతుందని వైద్యులు చెబుతున్నారు.

### అమీబిక్ ఎన్సెఫాలిటిస్ అంటే ఏమిటి?

అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్, అమీబిక్ ఎన్సెఫాలిటిస్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిని కలిగించే అమీబా నీటిలో నివసిస్తుంది. నీటిలో నివసించే అమీబా ముక్కులోని సన్నని పొర ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశించి మెదడును తీవ్రంగా ప్రభావితం చేసి వ్యాధికి కారణమవుతుంది. అమీబా మెదడులోకి ప్రవేశించినప్పుడు..మెదడు మెదడు కణాలను తీవ్రంగా ప్రభావితం చేతుంది. ఎడెమా అభివృద్ధి చెందుతుంది. తీవ్రంగా మారుతుంది. చివరికి మరణానికి దారితీస్తుంది. జపనీస్ జ్వరం, నిపా వంటి వ్యాధులలోలా.. ఇది మెదడువాపుగా మారుతుంది. అయితే అమీబిక్ ఎన్సెఫాలిటిస్ అరుదైన వ్యాధి అని వైద్యులు చెబుతున్నారు. ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ఒక వారం తర్వాత మాత్రమే లక్షణలు కనిపిస్తాయని అంటున్నారు.

### వ్యాధి లక్షణాలు

వ్యాధి సోకిన తర్వాత తొమ్మిది రోజులలోపు లక్షణాలు కనిపిస్తాయి. ప్రాథమిక లక్షణాలు తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వికారం, వాంతులు, మెడను తిప్పడంలో ఇబ్బంది. తరువాత, పరిస్థితి తీవ్రంగా మారినప్పుడు మూర్ఛ, స్పృహ కోల్పోవడం , జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. వెన్నుపాము నుండి ద్రవాన్ని తీసుకుని పరీక్ష చేయడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారు. ఇదిలా ఉంటే ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదని వైద్యులు చెబుతున్నారు.

### ఎలా రక్షించుకోవాలి?

స్విమ్మింగ్ పూల్స్ లేదా చెరువులకు వెళ్లేటప్పుడు సురక్షితంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి., వీలైనంత వరకు సరస్సులు, నదులు, నీటి బుగ్గలలో ఈత కొట్టడం మానుకోండి., కొలనులు, బావులను క్లోరినేట్ చేయాలి. ఈ బ్యాక్టీరియా ముక్కు ద్వారా ప్రవేశిస్తుంది కనుక ఈత కొట్టేటప్పుడు ముక్కు క్లిప్ ధరించడానికి ప్రయత్నించండి., నీటిలో ఎక్కువసేపు మునిగి ఉండవద్దు. ఈత కొట్టిన తర్వాత శుభ్రంగా స్నానం చేయడం మర్చిపో లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుల సలహా అనుసరించి చికిత్స తీసుకోండి. వద్దు.స్వీయ వైద్యం చేయవద్దు.

**గమనిక: ఇది కేవలం పాటకుల జాగ్రత్త కోసం ఇచ్చిన సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దు. ఏదైనా సరే వైద్య నిపుణులను సంప్రదించి సలహా అనుసరించండి.**

## మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కొమిరెడ్డి విజయ్ అజాద్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ఆశాడమాశంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించడం ఆనవాయితీ. ఇందులోభాగంగా మెట్ పల్లి మహాలక్ష్మి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేదామంత్రాలతో అమ్మవారి శేషవస్త్రాలైన కండువాను కప్పి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లీగల్ సెల్ కన్వీనర్ ఎల్మల రాంబాబు, సీనియర్ అడ్వకేట్ సురభి అశోక్, మాజీ సర్పంచ్ బాత్తుల ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవులు ఎమ్మెల్సీ, మంత్రి పదవి ఇవ్వాలి

### యాదవ హక్కుల పోరాట సమితి గజ్జి నాని యాదవ్

### తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గజ్జి నాని యాదవ్



తుంగతుర్తి నియోజకవర్గ(గౌతమ్ న్యూస్): తెలంగాణ 20 శాతం ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గజ్జి నాని యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి 4 డిమాండ్స్ చేశారు. రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి వర్గంలోకి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించి కార్పొరేషన్ కు 5000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వెంటనే గొర్ల మేకల సొసైటీ ఎలక్షన్ నిర్వహించి చైర్మన్ డైరెక్టర్లను నియమించాలని, రెండో విడత గొర్ల పంపిన వెంటనే చేపట్టి గొర్ల కాపరుల ఖాతాల్లో డబ్బులు వేయాలని మరియు రాష్ట్రంలో సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి లకు జనాభా ప్రతిపాదికన పదవులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వంపై పోరాటం తప్పదన్నారు

## మహాలక్ష్మి అమ్మవారి దర్శించుకోని మొక్కలు నాటిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగ రావు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): శుక్రవారం రోజునా బండలింగాపూర్ గ్రామంలోకోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగ రావు మహాలక్ష్మి అమ్మవారి దర్శించుకోవడం జరిగింది అలాగే మహాలక్ష్మి ఆలయంలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ వీడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నందమూరినగర్ లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడేలో పాల్గొన్న

### వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు నందమూరినగర్ లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని దోమల నివారణలో చర్యల్లో భాగంగా మురుగనీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ మరియు బ్లీచింగ్ వేసిన మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, స్థానిక వార్డు కౌన్సిలర్ షేక్ ఖలీల్, వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్ కుమార్, గుర్రాల శీను, ఏఎన్ఎం దీన, ఆశా కార్యకర్తలు రమాదేవి, కళావతి, విజయ, ఆర్పీ రేష్మ, మైల పద్మ, మున్సిపాలిటీ సిబ్బంది మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోగుపల్లి లో హెల్త్ క్యాంప్

### సీసనల్ వ్యాధులను గుర్తించి వైద్యం అందించిన డాక్టర్ సూచరిత.



ఏటూరు నాగారం (గోగుపల్లి)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండలం మారుమూల మూల ప్రాంతమైన గోగుపల్లి ఏజెన్సీ గ్రామంలో సీసనల్ వ్యాధుల పట్ల ముందస్తు నివారణ కొరకు రోహీర్ పిహెచ్సి ఆధ్వర్యంలో డాక్టర్ సూచరిత చేత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.డెంగ్యూ, మలేరియా,చీకున్ గున్యా జ్వరాలు ప్రబలుతున్న క్రమంలో జ్వర లక్షణాలున్న వారికి రక్త పరీక్షలు చేసి కావాల్సిన మందులు అందించారు, ఈ క్యాంపు లో మొత్తం52 మంది పాల్గొన్నారు.అనంతరం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటె వ్యాధులు దరి చేరవని చెత్త, దోమల పెరుగుదలకు కాలిగా ఉన్న పాత్రల్లో నీటిని పారబోసి ఫ్రై డే,డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ ధనలక్ష్మీ,స్థానిక ఆశ వర్కర్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యారంగం బడ్జెట్ గత ప్రభుత్వ ఆనవాయితీనే కొనసాగింపు

### దిల్ సుఖ్ నగర్

### ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కానుగుల అరుణ్ మీసాల స్టాలిన్



ఎల్బీనగర్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడానికి నిరసనగా దిల్ సుఖ్ నగర్ సిగ్నల్ దగ్గర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కానుగుల అరుణ్ మీసాల స్టాలిన్ మాట్లాడుతూ బడ్జెట్లో విద్యా



రంగానికి కేవలం 7.3శాతం మాత్రమే నిధులు కేటాయించడం, గత ఓటాన్ బడ్జెట్ కేటాయింపు కంటే తక్కువ అన్నారు. గత బడ్జెట్ లో విద్యా రంగానికి రూ.21,389 కోట్లు కేటాయిస్తే, ఈ సారి రూ. 21,292 కోట్లు మాత్రమే కేటాయించినట్టు తెలి పారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదని ఆయన అన్నారు. ఈ బడ్జెట్లో ఆరేండ్ల నుంచి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ రూ.7 వేల కోట్ల పైగా పెండిం గ్లో లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించ లేదు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు అని, ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 శతానికి పైగా నిధులు విద్యారంగానికి కేటా యిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కేటాయిం చారు అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియో జకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీకూడా ఎలాంటి చర్చలేదు. తక్షణమే బడ్జెట్ సవరించి, విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయా లని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ కమిటీ సభ్యులు నవీన్, ఉదయ్, శ్రీకాంత, మల్లేష్, పృథ్వి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్

### తాపీ మేస్త్రి కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరమార్శ

### అనంతరం కత్రోజు సోమయాచారి కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయాన్ని అందిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్

### సిపిఎం మండల కార్యదర్శి మోడల్ వెంకటేశ్వర్లు

### నిస్వార్థమైన సేవలు అందిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్

### కాంగ్రెస్ నాయకులు గంటా బాలకృష్ణారెడ్డి

### ఇరు కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం నిత్యావసర వస్తువులు అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్





మానుకోట జిల్లా / కేసముద్రం(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామంలో బుధవారం చెక్కల పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు కూతుర్లు లక్ష్మీ, కట్టమ్మ, కుమారులు కట్టయ్య ఐలయ్య, మనుమలు వేణు వెంకటేష్ కుమార్ ముఖేష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సమ్మి గౌడ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ కుటుంబానికి ఉంటాయని భరోసా కల్పించారు. అదే గ్రామానికి చెందిన కత్రోజు సోమయాచారి వెన్నుముక సర్జరీ కావడంతో ఆరోగ్యం కుదుటపడక ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య కళావతి, కొడుకు ప్రసాద్, కోడలు శ్రీలత, మనమరాళ్లు శివాని, సాత్విక లను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. పరామర్శించిన ఇరు కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నెలసరి సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గాని, కల్వల గ్రామంలో గాని పలానా పేద కుటుంబాలు ఆపదలో ఉన్నారని తెలియజేస్తే చాలు వెంటనే వారి ఫౌండేషన్ తరపున ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని అలాంటి సేవా గుణం కలిగిన మంచి మనసున్న వ్యక్తి అని వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అదేవిధంగా మండల సిపిఐ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏ కుటుంబం అయినా సరే ఆపదలో ఉందని తెలిస్తే వెంటనే స్పందించి వారికి సహాయాన్ని అందజేయడం వారి ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గంటా బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వారి నిస్వార్థమైన సేవలు మండల కేంద్రంలో ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ఇలాంటి వ్యక్తి ఏ పదవులు లేకపోయినా ఏది ఆశించకుండా తను చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, ఎర్రం శెట్టి అశోక్, గండి వీరేందర్ గౌడ్ కొండేటి కళాధర్, గంట సుధాకర్ రెడ్డి, పోడేటి దినేష్, కొంతం శ్రీనివాస్, ఆకుల సుధాకర్, బేతు అశోక్, చింతనూరి రాజయ్య, బొగ్గుల చంద్రశేఖర్ సామల చందు, డొనికని యుగంధర్, చిలుకూరి రాజు, సుంకరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): గత నెల జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదలైన కల్కి సినిమా భారీ కలెక్షన్లు రాబట్టుతుంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి సినిమా అత్యధిక కలెక్షన్లు రాబట్టిన సినిమాల జాబితాలో ఏడవ స్థానంలో నిలిచి, 1,100 కోట్ల బడ్జెట్ ను క్రాస్ చేయడంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ముకుంద థియేటర్ లో ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు జినుక సైదులు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్ ఆధ్వర్యంలో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ మాట్లాడుతూ సరికొత్త టెక్నాలజీ కథతో రిలీజ్ అయిన ప్యాన్ ఇండియా సినిమా కల్కి, వేయికోట్ల బడ్జెట్ను క్రాస్ చేయడం తమకు ఆనందంగా ఉందని, త్వరలోనే అత్యధిక వసూలు రాబట్టిన జాబితాలో మొదటి స్థానంలో కల్కి సినిమా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఈ సంబరాలకు పలువురు ప్రముఖ హీరోల జిల్లా అధ్యక్షులను ఆహ్వానించి, శాలువా కప్పి వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ హీరోల అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులుగా జినుక సైదులు కొనసాగుతున్నాడని, రిలీజ్ అయిన ప్రతి సినిమా సూపర్ హిట్ అయ్యేలా, అభిమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారిని ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఏ హీరో సినిమా రిలీజ్ అయినా చిన్న హీరో, పెద్ద హీరో అనే తారతమ్యం లేకుండా అందరం కలిసికట్టుగా సంబరాలు జరుపుకుంటామని, వారిని సత్కరించిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు మోదుగు కాటయ్య, రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు దాసరి రావిష్, పవర్ స్టార్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు ఆదెర్ల రఘు, ఉపాధ్యక్షులు అనిల్, వెంకటేష్ ఫాన్స్ జిల్లా అధ్యక్షుడు శాకుల అజయ్, నాగార్జున ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు షాకుల చరణ్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, యంగ్ రెబల్ స్టార్ అభిమానులు చింటు,శ్యామ్, కిరణ్,హరీష్, తిరుపతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో నిత్యం మరుగుదొడ్ల క్లీనింగ్

### టీచర్ల పై చర్యలు తీసుకోవాలంటున్నా తల్లి దండ్రులు.





బయ్యారం (గౌతమ్ న్యూస్): బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పిఎస్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్ల క్లీనింగ్ ను దబ్బ రవి అనే విద్యార్థితో చేస్తున్నట్టు శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రతి రోజు ఒకే విద్యార్థితో మరుగు దొడ్ల క్లీన్ చేసే పనులు చేయడం తల్లిదండ్రుల దృష్టి కి రావడంతో వారు పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రా హవేషాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోధన చేయకుండా ఒకే పాఠ్యాంశం వారం పది రోజులు బోదించడంపై పేరెంట్స్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాలలో పర్యవేక్షణ కరువైందని ఆవేధన వ్యక్తం చేశారు.బయ్యారం మండలంలో ఎమ్ఇఓ పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయుల విధులు నామ మాత్రంగా కొనసాగుతున్నట్లు మండలంలో ఆరోపణలు ఉన్నాయి.దీనిపై మండల ఎంఈఓ పూల్ చంద్ వివరణ కోరగా విద్యార్థులతో మరుగుదొడ్ల శుభ్రంపై సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకునేందుకు డిఈఓ రామారావు కి పిర్యాదును తెలియజేస్తామని తెలిపారు.

## బాగా వండిన పదార్థాలు త్వరగా జీర్ణం అవుతాయి

### కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.కృష్ణార్జునరావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా**(గౌతమ్ న్యూస్):** శుక్రవారం ఇందిరా నగర్ సబ్ సెంటర్ పరిధిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను పర్యవేక్షించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.కృష్ణార్జునరావ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే భోజనశాలను పర్యవేక్షించి భోజనం మరియు ఉడికిన కూరగాయలను వేడిగా ఉన్నప్పుడు పిల్లలకు పెట్టాలని, బాగా వండిన పదార్థాలు త్వరగా జీర్ణం అవుతాయని, అవి ఉడకకుంటే అజీర్ణం జరుగుతుందని వారికి తెలియజేయడం జరిగింది. అలాగే దోమలు గానీ ఈగలు గాని వాలకుండా శుభ్రపరచుకోవాలని సూచించడం జరిగింది. అలాగే స్టోర్ రూమును పరిశీలించి కూరగాయలు సామాన్లు అన్ని జాగ్రత్తగా రాకులలో పెట్టుకోవాలని, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని వారికి సూచించడం జరిగింది. అలాగే ఇందిరా నగర్ సబ్ సెంటర్ ను పి.ఓ డాక్టర్ నాగేశ్వరరావు సందర్శించి రికార్డ్స్ రిజిస్టర్స్ ను పరిశీలించడం జరిగింది జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేసి మందులు అందజేయాలని, ఈ సీజన్ లో వచ్చే వ్యాధులను అరికట్టాలని తెలపడం జరిగింది. బిపి షుగర్ మందులను కూడా అందజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, వార్డెన్ శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు దీనదయావతి, అశ్విని, ఆశాలు రేణుక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 5000/- ఆర్థిక సాయం అందజేసిన

### శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** కొంతన్ పల్లి గ్రామంలో బెస్త లక్ష్మవ్వ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న బెస్త లక్ష్మవ్వ ఉదయం 11 గంటలకు మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ %ూాజూ% చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్న గారు తన సొంత డబ్బులు అక్షరాల ఐదువేల రూపాయలు (5000) ఆర్థిక సహాయం చేయడం జరిగింది గ్రామస్తుల ద్వారా డబ్బు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంకర్ల శ్రీధర్, బొల్లారం భాను,గుండు వేణు,గోపాల్ ముత్యాలు, కాలకంటి నాగరాజ్ పెద్దపల్లి ప్రశాంత్, నాగేష్ రాజు సత్యనారాయణ ప్రవీణ్ పాల్గొనడం జరిగింది

## కలెక్టర్ కార్యాలయం ఎదుట బిల్డింగ్ వర్కర్స్ ధర్నా

### బిల్డింగ్ వర్కర్స్ అడ్డా ల వద్ద షెడ్ లు వాష్ రూమ్స్ ఏర్పాటు చెయ్యాలి.

### ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జములయ్య, నారాటి ప్రసాద్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేయటం జరిగింది.ఈ ధర్నా లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య. జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలో భవన నిర్మాణం కార్మికుల కష్టం లేనిదే అభివృద్ధి పనులు జరగవని ప్రతి అభివృద్ధి పనులు లో నూతన భవన నిర్మాణం లో అష్ట కష్టాలు పడి రెక్కల కష్టం తో జీవిస్తున్న కార్మికులకు చెందాల్సిన సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం పక్క దారి పట్టిస్తున్నారు అని ఆరోపించారు.మరణించిన కార్మికులకు రావాల్సి క్లయిమ్స్ పెండింగ్ లో నెలలు భట్టి ఉన్నాయి అని అన్నారు, నూతన కార్డు కు బయోమెట్రిక్ సిస్టమ్ వలన ఆన్ లైన్ సమస్యలు వస్తునందున పాత విధానం లో కార్డు లు తక్షణం అందించాలని కోరనారు. ప్రమాదం బీమా 10 లక్షలు. సహజ మరణం కు 5 లక్షలు. హెల్త్ కార్డు లు. ఇవ్వాలి అని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ధర్నా లో బిల్డింగ్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు. సురేంద్ర రెడ్డి. రాజేష్. కృష్ణ. శ్రీనివాస్. వినోద్.గోవింద్. కుందా రావు. చంద్ర మొవలి. రాజు. బిక్ష పతి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : ప్రతీఏటా కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టంలోని బూడిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా జరిగిన అమ్మవారి రథోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మద్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, బండారి రుక్మిందర్,సిపిఐ నాయకులు గొనె సురేష్, పలనాటి ప్రశాంత్ , పలనాటి వాణి తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థను తొలగించి, పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంచాలని

వీరవెల్లి రవి భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు



మానుకోట జిల్లా**(గౌతమ్ న్యూస్):** భవన నిర్మాణ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం గురించి అసిస్టెంట్ లేబర్ కమీషనర్, మహబూబాబాద్ కి కలిసి మన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంది శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఏఐటియుసి పిలుపిలో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మీద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాము.

### మా డిమాండ్స్

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ఇతర బెనిఫిట్స్ బకాయిలు చెల్లించాలి. గడువు ముగిసేముందు రెన్యువల్ చేసుకోని వారికి రెన్యువల్ అనుమతిని ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1996 చట్ట ప్రకారంఅడ్డాలవద్ద షెడ్లు, మంచినీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌళిక వసతులు కల్పించాలి. వివిధ కొత్త జిల్లాల్లో ఖాళీగా ఉన్న డిసిఎల్, ఎఎల్డీ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి. ఎఎల్ఎ పనితీరును మెరుగుపర్చాలి. దళారీ వ్యవస్థను తొలగించి కార్మిక సంఘాలు ప్రతిపాదించిన క్లైమ్లను పరిష్కరించి విడుదల చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లుఇవ్వాలి. నిర్మాణ కార్మికుల పిల్లలకు ఢిల్లీ, కర్నాటక ప్రభుత్వాలు ఇస్తున్న తరహాలో స్కాలర్షిప్ ఇవ్వాలి. వలస కార్మికుల పేర్లు నమోదు చేసి గుర్తింపు, రేషన్ కార్డులు ఇవ్వాలి. టెంపరరీ డిజెబులిటి సిస్టంలో చూపించడం లేదని క్రొత్త కార్డులు ఇవ్వటం లేదని, ఆధార్ అప్డేట్ రెన్యువల్ అప్డేట్ ఎఎల్ఎలకే అధికారం ఇవ్వాలి. 2019 వరకు ఆన్లైన్లో ఉండటం వలన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయి వాటినన్నింటిని క్లియర్చేయాలి. పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంచాలని ప్రస్తుత భవన నిర్మాణంలో ప్రభుత్వానికి కడుతున్న ఒక శాతం సెస్సును 2 శాతానికి పెంచాలి. సెస్సు వసూలుకు ప్రతి జిల్లాలో అధికారిని నియమించాలి. డిసిఎల్ కార్యాలయాల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక అధికారిని నియమింయాలి. క్రొత్త కార్డులు ఇప్పించేందుకు సందర్భంగా కాని రెన్యువల్ చేసే సందర్భంగా కాని మీసేవలో సాఫ్ట్వేరు మెరుగుపరచాలి. హెల్త్ క్యాంపు పేరుతో వెల్ఫేర్ బోర్డు డబ్బులు దుబారా ఆపాలి. సభ్యుల అన్ని రకముల క్లైయిమ్లకు తంబ్ ఇంప్రెషన్ను తొలగించాలి. పెళ్లి కానుక లక్షకు పెంచి ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో గులకట్టు శ్రీను, ఎండీ. పాష, జలగం ప్రవిన్, కురుకుల పాల్, %ూా%.శివ, కోమ్ము యాకయ్య తదితరులు పల్గోన్నారు

## క్షుణ్ణంగా అడవులను జేల్లడ పడుతూఏజెన్సీ గుత్తి కోయ గూడాలపై నిఘ

### ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు.

### మావోయిస్టులే లక్ష్యంగా భద్రత బలగాలు దృష్టి.



ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: మారుమూల ఏజెన్సీ అటవీ గ్రామీణ ప్రాంతాలు ఏటూరు నాగారం. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ యంత్రాంగం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు, ఏఎస్పీ ఏటూర్ నాగారం శివమ్ ఉపాధ్యాయ సూచనలతో ఏటుర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,



తాజుద్దీన్ ల ఆధ్వర్యంలో ముందస్తుగా అప్రమత్తమైనపోలీసులు. ఏజెన్సీ సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు డేగ కన్ను తొ అడవులను జేల్లెడ పడుతూ,సిఆర్పిఎఫ్ గ్రేహౌండ్స్ బలగాలతొ దండకారణ్యంలో పోలీస్ బలగాల మోహరించి, మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీఅడవులను అష్టదిగ్బంధనం చేసిన పోలీసులు. నక్సలైట్లను ప్రతిఘటించేందుకు వీలుగా మావోయిస్టుల వారోత్సలపై నిఘాను ఏర్పాటు చేశారు. సరిహద్దు ప్రాంతాలలోని ఆయా గ్రామాలలో ఉన్న లాడ్జిలలో ముమ్మరంగాతనిఖీలు చేపడుతున్నారు. రాజకీయ పార్టీల నేతలను ఆగస్టు 3 వరకు బయటకు వెళ్ళద్దంటూ హెచ్చరిస్తున్నారు. ఆర్టీసీ వారు కూడా రాత్రి వేళల్లో తిరిగే బస్సులను రద్దు చేయనున్నారు.మావోయిస్టుల వారోత్సవాలనుఅడ్డుకునేందుకు పోలీసులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు.దీంతో ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో సోదాలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులకు సహకరిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. మావోయిస్టు లే లక్ష్యంగా భద్రత బలగాలు దృష్టి సారించాయి. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలు గుతి కోయ గుడాలలో మావోయిస్టుల వాల్ పోస్టర్లు కరపత్రాలను అంటించారు. వాల్ పోస్టర్ లో ఉన్న వ్యక్తుల సమాచారం అందించాలని సమాచారం అందించిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందని. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఐనా రైతులకు ఋణాలు రెన్యువల్ చేసి కొత్త ఋణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం (ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో డి సి సి, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్, పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై సమీక్షా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడాలని ఆన్నారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాధిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ



అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సిన బాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులదేనని అన్నారు. పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై దృష్టి కేంద్రీకరించి అవగాహన కార్యమాలు చేపట్టి అర్హులైన వారికి ఋణములు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఎల్డిఎం టి. రాజ్కుమార్, ఎల్ డి ఓ ఆర్ బి ఐ ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్, షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర, జిఎం డిఐసి కే. రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రైతును రాజుగా చెయ్యడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోప్రజాప్రభుత్వం భారీ బడ్జెట్!

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త!!

నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రిమల్లు భట్టీ విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు



నెరవేర్చేల ఆరు గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలుపరిచే విధంగా తెలంగాణ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపులిమామిడి నవీన్ గుప్త అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉన్నది. రాష్ట్ర ఆదాయ వనరులకు, అవసరాలకు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని.. బడ్జెట్ కూర్పు సాధించింది.వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ఏకంగా



రూ. 72,659 కోట్లు కేటాయించింది. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పథకానికి సైతం మరో 31,000 కోట్లు ప్రతిపాదించింది. ఆ తర్వాత ప్రాధాన్యంగా విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ బీసీ, సంక్షేమం, నీటి పారుదల రంగాలకు పెద్దమొత్తంలో కేటాయింపులు ఉన్నాయి.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భరోసా కల్పిస్తూ ఆయా పథకాలకు కేటాయింపులు చేసింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం- అభివృద్ధి కి సమభాగంలో నిధులు వెచ్చిస్తూ మేలు కలయికతో ముందుకు తీసుకువెళ్తున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాల వల్ల మహిళలు ఆర్థిక పరిపుష్టి తో ఆర్థిక సాధికారత సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తారు.ప్రస్తుతం గ్రామాల్లో భూమి లేని రైతులు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ వారికి ఆర్థిక సాయం అందించేందుకు తమ ప్రభుత్వం అర్హులైన భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శాపంగా ప్రజాపాలన!!

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పట్టణంలో టౌన్ ఎస్ఐ జయన్న నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురు వ్యక్తులు పట్టుబడగా వనపర్తి న్యాయస్థానం ముందు హాజరు పరచగా న్యాయమూర్తి జైలు శిక్ష విధించినట్లు పట్టణ ఎస్ఐ జయన్న తెలిపారు, ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ కు రెండు రోజులు శిక్ష విధించినట్లు ఇదే కేసులో వనపర్తి పట్టణానికి చెందిన రాంబాబు అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష దొండకుంటపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కు ఒకరోజు శిక్ష వనపర్తి పట్టణానికి చెందిన ఈశ్వర్ ప్రసాద్ అనే వ్యక్తికి ఒకరోజు శిక్షణ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు ఎస్సై జయన్న తెలిపారు, వనపర్తి న్యాయమూర్తి శ్రీలత తీర్పు మేరకు డ్రంకన్ డ్రైవ్ లో పై వ్యక్తులు శిక్ష అనుభవిస్తున్నట్లు టౌన్ ఎస్సై జయన్న తెలిపారు, వనపర్తి పట్టణంలో విచ్చలవిడిగా మద్యమును సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు శిక్షలు విధించడమే కాక జరిమానాలు కూడా విధిస్తున్నట్లు ప్రతి ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడిపే విధానాన్ని స్వస్తిపరకాలని అదేవిధంగా ఎలాంటి లైసెన్సులు లేకుండా త్రిపుల్ రైడింగ్ చేసినా కూడా కటక చర్యలు తీసుకుంటామని పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు, వయసుతో సంబంధం లేకున్నా ఏ వ్యక్తి అయినా చట్టాలకు లోబడి పని చేయాలని ఆయన సూచించారు, ఎస్సై జయన్న నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పురోగతి పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,

## వనపర్తి జిల్లా ఎస్పీ నీ అభినందించిన గౌతమ్ న్యూస్ రాష్ట్ర ప్రతినిధి!!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా ఎస్పీగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గౌతమ్ న్యూస్ దినపత్రిక టీవీ ఛానల్ నెట్వర్క్ ఇన్చార్జి కే రవిశంకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో గత కొంతకాలం నుంచి జరిగినటువంటి సంఘటనలు నేరాల పైన ఇప్పటికీ పెండింగ్లో ఉన్న అంశాల పైన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వాలని గౌతమ్ న్యూస్ ఛానల్ ప్రతినిధి రవిశంకర్ గౌడ్ జిల్లా ఎస్పీని కోరగా ఆయన ఈ సందర్భంగా స్పందిస్తూ సమయాన్ని కేటాయించడం అభినందనీయమని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని గౌతమ్ న్యూస్ దినపత్రిక టీవీ ఛానల్ తరఫున అభినందనలు తెలిపారు, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు నిక్కచ్చిగా నిర్భయంగా ప్రచురిస్తున్న గౌతమ్ న్యూస్ దినపత్రిక టీవీ ఛానల్ పట్ల ప్రతి ఒక్కరు ఎదురుచూస్తున్న సందర్భంలో ఇదే మా ఆయుధంగా పనిచేస్తున్నామని మీ సందర్భంగా ఎస్పీకి గౌతమ్ న్యూస్ రాష్ట్ర ప్రతినిధి తెలియజేశారు, త్వరలోనే జిల్లా ఎస్పీతో ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా వనపర్తి జిల్లాలో జరిగినటువంటి నేరల పైన స్పష్టమైన హామీ ప్రజల్లో నెలకొన్న అనుమానాలను బహిర్గతం చేయడానికి గౌతమ్ న్యూస్ ఛానల్ పనిచేస్తుందని ఈ సందర్భంగా రవిశంకర్ గౌడ్ పేర్కొన్నారు,

## పి హెచ్ డీ పట్టా పొందిన బయ్యారం నివాసి ఉమ్మగాని ప్రమోద్ కుమార్.



బయ్యారం(గౌతమ్ న్యూస్): వృక్ష శాస్త్రములో ఫిటోకెమికల్ అనాలసిస్, ఫార్మకోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ పై చేసిన రీసెర్చ్ కు గాను బి.యు యూనివర్సిటీ నుండి బయ్యారం మండల కేంద్రానికి చెందిన డా,,ఉమ్మగాని ప్రమోద్ కుమార్ పి హెచ్ డి తీసుకోవడం జరిగింది. ఉమ్మగాని ప్రమాద్ కుమార్ బయ్యారం గ్రామానికి చెందిన విద్యార్థి.విద్యార్థి దశ నుండే కష్టపడి చదువుకొని ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ పి హెచ్ డి పట్ట పొందడంపై నారాయణ సెంట్రల్ ఆఫీసు ఓక్యూబి టీం,కుటుంబసభ్యులు,స్నేహితులు అభినందించి,ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా పర్వతగిరి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల యందు పనిచేసి ఇటీవల ప్రమోషన్ పొంది ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లిన వాణిదేవి హిందీ స్కూల్ అసిస్టెంట్, డి.అరుణ ఫిజికల్ డైరెక్టర్, టి.రవీందర్ తెలుగు స్కూల్ అసిస్టెంట్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేసినప్పుడు విద్యార్థుల మన్ననలు పొందుతారని ఈ ముగ్గురు అంకిత భావంతో పనిచేశారు. కాబట్టి విద్యార్థుల అభిమానంతో పాటు వారి తల్లిదండ్రులు మరియు సహచర ఉపాధ్యాయులతో అభిమాన%శీ% పొందినారు. అలాగే వారు ఎక్కడ పని చేసిన ఇంతకన్నా ఎక్కువ పని చెయ్యాలని, విద్యార్థులు వారు సేవలు గుర్తుకు చేసుకుంటూ, తదుపరి సహచర ఉపాధ్యాయులు వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.రవి, ఆర్.వి చలం, రవికుమార్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, ఉమారాణి, ప్రభాకర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాద్యతగా వ్యవహారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.నిషేధిత గంజాయి రవాణా,విక్రయం,వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేసారు.జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు: 8712682133,8712682135

## ప్రజా సమస్యలు గాలికి వదిలిన ప్రజా ప్రతినిధులు!! ఆరు గ్యారెంటీ పథకాలలో అయోమయం!! వనపర్తి లో లబ్ధిదారుల గోడు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా గత డిసెంబర్ 28 నుంచి పది రోజులపాటు తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలలో మున్సిపాలిటీలలో ప్రజాపాలన పేరుతోన దరఖాస్తుల ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు (డేటా ఎంట్రీ ఆపరేటర్) నిర్లక్ష్యం




మూలంగా తప్పులు నమోదు చేయడం తో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు, ప్రజాపాలన దరఖాస్తులో ప్రధానంగా మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పథకాల కోసం ప్రజలు ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఒక కోటి 25 లక్షల 84 వేల 383 దరఖాస్తులు ప్రజలు ప్రజాపాలనలో పెట్టుకున్నారు రాష్ట్రంలోని మొత్తం 12,771 గ్రామపంచాయతీలు 3512 మున్సిపాలిటీలలో దరఖాస్తుల ప్రక్రియ ప్రభుత్వం వేగవంతంగా చేపట్టింది, ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డు , ఆధార్ కార్డు కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పగా ప్రతి ఒక్కరు ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు, కానీ పథకంలో లోపం ఇష్టం తప్పులతడక అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధుల అసమర్థత మూలంగా ఇప్పటివరకు లబ్ధిదారులు చెప్పులు అరిగే విధంగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు, గృహ జ్యోతి పథకంలో గతంలో ఉన్న కిరాయి ఇల్లు మార్చి ఇతర చోట నివసిస్తున్న పేద ప్రజలకు ఆ ఇంటి మీటర్ నెంబర్ నమోదు చేసే అవకాశం లేకపోవడం గతంలో చేసిన తప్పులు మాత్రమే సరిదిద్దే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది, కానీ ఇటీవల ప్రజా పాలన దరఖాస్తులను మళ్లీ స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని అనేక చోట్ల ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ చేపట్టుతున్నప్పటికీ వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం సంబంధిత ప్రజాప్రతినిధుల అసమర్థత వల్ల ఇప్పటివరకు ప్రజాపాలన దరఖాస్తులను తీసుకోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట కల్వకుర్తి, తదితర ప్రాంతాలలో ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ తిరిగి ప్రారంభమైనప్పటికీ వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో మాత్రం దరఖాస్తులు స్వీకరించడం లేదని దీనివల్ల




లబ్ధిదారులు కరెంటు బిల్లులు చెల్లించలేక విద్యుత్ అధికారులు బిల్లులు ఇచ్చి పోతున్నారని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు, వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల కౌంటర్ల దగ్గర ప్రతినిత్యం వందల మంది వృద్ధులు, మహిళలు, బారులు తీరుతున్నారు, అయినా కౌంటర్లలో కొత్త దరఖాస్తులు స్వీకరించకుండా గతంలో చేసిన తప్పులను మాత్రమే సరిదిద్దుతున్నామని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అంటున్నారు, వాస్తవానికి గతంలో దరఖాస్తు చేయలేని ఎంతోమంది లబ్ధిదారులు తిరిగి ప్రజాపాలన కోసం దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మరికొన్ని చోట్ల విద్యుత్ మీటర్ నెంబర్లు తప్పుగా నమోదు కావడం మరికొన్ని చోట్ల లబ్ధిదారులు కిరాయి ఇల్లు మార్చడం వల్ల మీటర్ నెంబర్ కూడా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు, ఈ విషయం పైన వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వనపర్తి లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు,

# సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలలో 35 శాతం వాటా కార్మికుల కు చెల్లించండి

## సింగరేణి అన్ని ఏరియాల్లో ఈ.ఎస్.ఐ హాస్పిటల్స్ ఏర్పాటు కు చొరవ చూపండి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం రాష్ట్ర నేతలు వాసిరెడ్డి సీతారామయ్య , కొరిమి రాజ్ కుమార్. సింగరేణి కి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాల నుంచి ప్రోత్సాహం కింద 35 శాతం వాటా కార్మికులకు, ఉద్యోగులకు చెల్లించాలని సి అండ్ ఎం డి బలరాం నాయక్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ లు వినతి పత్రం అందజేస్తూ కోరారు. శుక్రవారం హైదరాబాద్లో సింగరేణి భవన్ లో సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో గత 24 సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం ద్వారా సంస్థ లాభాలను ఆర్జిస్తుందని వారు తెలిపారు . సింగరేణి లో ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు మరియు కార్మిక సంఘాలు చేసిన సమిష్టి కృషి వల్ల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల సాధించగలమని మరియు కంపెనీ ద్వారా అధిక లాభాలను కూడా ఆర్జిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సింగరేణి లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని మరియు 2222.46 కోట్ల లాభాలను ఆర్జించిందని వారు గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి, ప్రభుత్వం కంపెనీ ఆర్జించిన పన్ను తర్వాత లాభాలలో 32 శాతం వాటా ను యూనియన్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకంగా అక్టోబర్ 16, 2023న బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నుల కు చేరుకునే అవకాశం ఉందని మరియు అత్యధిక లాభాలను కూడా వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు, రాబోయే సంవత్సరాల్లో మరింత ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడానికి వారిని ప్రేరేపించేందుకు ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకం కింద నికర లాభాలలో కనీసం 35 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించడానికి ఏర్పాట్లు చేస్తూ వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ.ఎస్.ఐ హాస్పిటల్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు. అలాగే సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకుల లో వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశం భద్రతకై సైన్యంలో చేరండి

## డాక్టర్ కందుల నాగరాజు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లాలో నేతాజీ సేవా సమితి, ఏకాశీల మెడికల్ డిస్ట్రిబ్యూషన్, భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివస్ సందర్భంగా కార్గిల్ అమర వీరులకు నివాళులు అర్పిస్తూ, మానుకోట పట్టణంలోని విశ్రాంత సైనికులు సత్యనారాయణ, కేశవరావు, సీ.ఎస్ రాజు, వి.జే గణేష్, మోహన్, ఎస్.ఆర్ రెడ్డి లకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ చే సన్మానం చేయించడం జరిగింది. నేతాజీ సేవ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఓ దేశ రక్షకులారా మేం ఉన్నాం మేం ఉన్నాం, దేశం కోసం మేం ఉన్నాం, దేశ రక్షణకై తోడ్పడుతాం అవసరమైతే దేశం కోసం యుద్ధం చేస్తాం. దేశం కోసం సమయాన్ని ఇస్తాం దేశ రక్షణకై సైనికులం అవుతాం..! మేల్కొన్నాం మేల్కొన్నాం... దేశ హితం కోసం మేల్కొన్నాం! పట్టువదలని విక్రమార్కులమవుతాం. ఇదే మా నమస్సుమాంజలి మీకు జై జవాన్ జై కిసాన్ అని పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సైనిక అమరవీరులను



స్మరించుకొనుటకై కార్గిల్ అమర వీరుల స్థూపన్ని మానుకోటలో స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారత దేశ రక్షణకై యువకులు సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం విశ్రాంత సైనిక సంక్షేమ సంఘం మనబూబాబాద్ తరుపున పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వారి అద్వర్యంలో ఫ్రూట్స్ పంపిణీ చేసి మానుకోట పురవీదుల్లో ర్యాలీ తీసి తాసిల్దార్ ఆఫీస్ నందు జరిగిన సభలో పాల్గొన్నారు. సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలి. ఈ సమావేశంలో కార్గిల్ విజయ్ దివస్ లో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత జవాన్లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచ్చుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి, కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26 తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ధర్మాజాగారణ నగర్ ప్రముఖ్ రాణా శంకర్, విశ్రాంత ప్రధానోచార్యులు వి.వి. నాగేందర్, సామ శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర నాయకులు శాంతం రామరాజు, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ భీమా నాయక్ పాల్గొన్నారు.

### తప్పుడు సమాచారంతో కేస్ నమోదు చేపించిన

# వ్యక్తీ పై ఛీటింగ్ కేస్ నమోదు




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఇల్లందు స్టేషన్ బస్తికి చేందినా, ఎండీ ఖాజా సలీముద్దీన్ %ం/శీ% కరీముద్దీన్, 40 సం, ముస్లిం, లారీ ఓనర్ – డ్రైవరు, అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా లారీ నడుపుతూ జీవిస్తున్నాడు. గత సం, జనవరి నెలలో, చొల మండలం ఫైనాన్స్ వారి రూ 8,00,000/– లోన్ సహాయంతో, లారీ బి .నెంబర్ . ఏపీ 20టీబీ 9008 ని కొనుగోలు చేసి బొగ్గు ట్రాన్స్పోర్ట్ కొరకు, ఉపయోగిస్తునాడు, ఈ మధ్యకాలంలో సరైన లారీ కిరాయిలు లేనందు వల్ల అప్పులు ఎక్కువ అయి, లారీ యొక్క ఫైనాన్స్ నెలవారి వాయిదాలు కూడా కట్టలేని పరిస్థితి వచ్చింది మిగిలిన వాయిదాలు కట్టకుండా ఉండాలంటే ఆ లారీని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లుగా అందర్నీ నమ్మించి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయిస్తే ఫైనాన్స్ వారు వాయిదాల డబ్బులు అడగరు,వారు పోలీస్ స్టేషన్లో కేసు అయింది కాబట్టి వారు ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులు పొందుతారు. లారీని ఎవరికైనా పాత బండిగా చెప్పి తుక్కు (స్క్రాప్) గా అమ్మి వచ్చిన డబ్బులను అవసరాలకు వాడుకోవచ్చు అనుకొని. అట్టి లారీని విజయవాడ ఆటోనగర్ కు చెందిన ఎస్కె . రహేమన్ ఎస్/ఓ ఇబ్రహీం కు అతనికి అమ్మినాడు, లారీని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లుగా ఫైనాన్స్ వారిని, పోలీసు వారిని నమ్మించి పోలీస్ స్టేషన్ నందు తప్పుడు ఫిర్యాదు చేసినందుకు, అట్టి వ్యక్తీ పై ఛీటింగ్ మరియు తప్పుడు కేస్ నమోదు చేపించినందుకు గాను అతని పై కేస్ నమోదు చేసి ,అరెస్టు చేసి రిమాండ్ చెయ్యడం జరిగినది.

### ప్రభుత్వాల ఆదరణ లేక తీజ్ ప్రాముఖ్యత ను

# కోల్పోతున్న బంజారాలు(లంబాడీలు)

### మాజీ ఎంపీ ఆచార్య సీతారాం నాయక్



మానుకోట /సంగెం /(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా సంగెం మండలం లోని విఆర్ఎన్ తండా, పోచమ్మ తండా తీజ్ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన మాజీ ఎంపీ ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ మానవ జాతిలో గోర్మాటి గా పిలువబడే సంస్థ బంజారా జాతి ఒకే భాష, వస్త్ర ధారణ, ఆభరణాలు కలిగి ఉండడం వారి పండుగ ప్రత్యేకత ఇది గోర్ మాటి వర్గాలులో కనిపించదు. అతి ప్రాముఖ్యత కలిగిన తీజ్ పండుగకు ఆధునిక యుగంలో యువతి యువకులకు అవగాహన లేక బంజరాల ఏకైక తీజ్ పండుగకు ప్రమాదం పొంచి ఉంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత బంజారా నాయకులు, యువతి యువకులు పై రాష్ట్ర ప్రభుత్వం పై ఆధారపడి ఉంది. బంజారా ప్రకృతి పూజారి అనడానికి వరస కలిగిన ఇద్దరు కన్య పిల్లలు కఠినమైన నిష్ఠతో తొమ్మిది రోజులు సంత బుట్టలో గోదాములు నానపెడుతారు. ప్రతి బుట్టకు ఒక లెక్క ఉంది. తండాలో పెళ్లి కాని ఆడపిల్లలతో పాటు తీజ్ కు వచ్చే సంత బుట్టల సంఖ్యాతో సమానం. బుట్టలో నావదన్యాలు వేసి తొమ్మిది రోజులు నీరు పోసి, పెద్ద చేసి తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారు. మెరామ యాడి, సద్గురు సేవలాల్ మహరాజ్ పేర్ల మీద గోదమలను పెంచుతారు. బుట్టలో గోదామలుఎంత పచ్చగా పెరుగుతే తండాలు పట్టణాలు అంత బాగుంటాయి. "తీజ్ పండుగకు మూలం" శివుడు హిమాలయాలలో తప్పసు చేస్తున్నపుడు శివుణ్ణి పార్వతి శివుణ్ణి పరినాయపడలని పరితపించి ఎన్ని ప్రయత్నాలు చేసిన స్పందించక పోవడంతో ఆమె కూడా తప్పసుకు పుణుకున్నది. అది గమనించిన శివుడు పార్వతిని ఏమి కావాలో కోరికలు కోరుకోమని నన్ను పెళ్లి చేసుకోవాలి కోరింది. బంజారా తీజ్ ఉత్సవాలను, సంప్రదాయాలను భావితరాలకు తెలయ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ బంజారా సంప్రదాయక వేడుకలను కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత బంజారాల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సీఐ కాశిరాం, మాజీ జడ్పీటీసీ గుగులోతు వీరమ్మ గోపిసింగ్, ఓయూ గిరిజన రాష్ట్ర నేత డాక్టర్ బానోత్ సంజీవ్ నాయక్, జనగామ రమేష్, గుగులోతు అవినాష్ నాయక్, ప్రవీణ్ నాయక్, మంగమ్మ తండా పెద్ద మనుసులు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలోని శ్రీ బాల ఉగ్ర నరసింహా స్వామి దేవాలయం నందు తిరుమల తిరుపతి అన్నమయ్య అన్నమయ్య సేవ సమితి మరియు శ్రీ భక్త రామదాసు సాహిత్య ప్రాజెక్టు బృందాలు ఆధ్వర్యంలో 365 రోజులు నిత్య భజన సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది



నందిగామ (గౌతమ్ న్యూస్): ఈ కార్యక్రమంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి మరియు మణికంఠ స్వామి మాస్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను మొదలు పెట్టుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నకిరేకల్ శివ భక్త మండలి ఆధ్వర్యంలో భక్త బృందం పాల్గొని శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి వారిని దర్శించుకుని అన్నదానం అన్నప్రసాదం స్వీకరించి భజన నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మాకు అవకాశం కల్పించినటువంటి ఎర్రవరం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ మరియు శ్రీ అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి అలాగే మమ్మల్ని ప్రోత్సహించినటువంటి మణికంఠ మాస్టర్ కోలాట బృందం మాస్టర్ మా నకిరేకల్ శివ భక్త మండలి వారి తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము ఇప్పటినుండి వచ్చే సంవత్సరం ఎర్రవరంలోని శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం నందు మా నకిరేకల్ శివ భక్త మండలి బృందం ఒకరోజు భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తాము ఇట్టి కార్యక్రమంలో భజన సభ్యులు విధిగా పాల్గొనవలసిందిగా నగరకల శివ భక్త మండల్ సభ్యులకు మనవి చేస్తున్నాం

### నందిగామలో రామన్నపేట రోడ్డులో ట్రాఫిక్ కు

# అంతరాయంగా మారుతున్న ఆటో వలా అడ్డ



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామలో ఉన్న అన్ని ఆటో స్టాండ్లు ఆటోవాలాలు తమకు ఇష్టం వచ్చినట్లుగా నడిరోడ్డు పైన ఆటోలు ఆపి ప్రయాణికుల కోసం ఎదురుచూస్తున్నటువంటి పరిస్థితులు నందిగామలో నెలకొన్నవి ఈ విధానాలను చూసి చూడనట్లుగా చూస్తూ ఉన్న ట్రాఫిక్ పోలీసు వారు పట్టించుకోకపోవడం వలన రోడ్లు విశాలంగా ఉండినను ఇరుకుగా మారిన పరిస్థితులు నేడు నందిగామలో కనబడుతున్నాయి. ఈ విధానాలు వలన యాక్సిడెంట్లు ప్రయాణికులకు ఇబ్బంది, ట్రాఫిక్ సమస్యలు, తలెత్తుతున్నాయి. కావున ట్రాఫిక్ పోలీసు వారుఇకనైనా స్పందించి రోడ్ల మీద ఉన్నటువంటి ఆటోలను మరియు బైకులను ముఖ్యంగా రామన్నపేట రోడ్లు ఆటో స్టాండ్ మరియు రోడ్లమీద బైకులు తీయించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

### యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం

### సోమవరం గ్రామం లో ఘనంగా గురువు పత్రీజీ ఆరాధనోత్సవం



నందిగామ (గౌతమ్ న్యూస్): యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామం లో బుధవారం రోజు పిరమిడ్ ధ్యాన గురువు పత్రీజీ ఆరాధనోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో సినీ రైటర్ గుర్రం జయరాం తో కలసి పాల్గున్న వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు ముక్కపాటి సాయి శివాజీ రావు, భక్తులు పాల్గొన్నారు

# కష్టం కార్మికుల ది-కాలం కాంట్రాక్టర్లది

# కల్లు సొసైటీలో అన్యాయం!!

### సర్దార్ పాపన్న ఆశయాలకు తూట్లు!!

### స్వార్థ రాజకీయ లబ్ధి కోసం కుల సంఘాలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గోల్కొండ కోట పైన బహుజన జండా ఎగురవేసి మొగల్ చక్రవర్తులను నిజాం పాలకులను తరిమికొట్టిన బహుజన నాయకుడు తెలంగాణ ఛత్రపతి శివాజీ గా పేరుగాంచి 20 కోట్లను జయించిన బహుజన సింహం తొలి తెలుగు చక్రవర్తిగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆదేశాలను తూచా తప్పకుండా పార్టీంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతైనా ఉంది, కానీ గౌడ కులంలో పుట్టి రాత్రి



పగలు తేడా లేకుండా ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని పని చేస్తున్న గీత కార్మికులకు మొండి చేయి చూపకుండా మోసం చేయకుండా కల్లు సొసైటీ కమిటీలు కల్లు కాంట్రాక్టర్లు , గౌడ సంక్షేమ సంఘం పేరుతోనా కులం పేరుతో నా ఈ రాష్ట్రంలో కుప్పలు ,తేప్పలుగా వెలిసిన 160 కుల సంఘాలు వెంటనే గౌండ్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయకుండా వారి సంక్షేమం కోసం పాటుపడి సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ,గౌడ కులస్తులు డిమాండ్ చేస్తున్నారు, చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా చెయ్యకుండా నిత్యం 24 గంటలు కష్టపడి విష సర్పాల బారిన ప్రాణాలను చేతిలో పెట్టుకొని వనం లో చెట్టు ఎక్కి కల్లు గీసే గీత కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ



లబ్ధి కోసం, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇది వాస్తవం కాదా ! అని కొంతమంది గీత కార్మికులు, గౌడ కులస్తులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, కల్లు సొసైటీలలో కొంతమంది రాజకీయ నాయకులు అవతారంలో రాజకీయ వేషం వేసుకొని చలామణి అవుతూ నిరుపేద గౌడ కుటుంబాలకు సొసైటీలలో సభ్యులుగా చేర్చుకోకుండా ధనవంతులకు దౌర్జన్యం చేసే దుర్మార్గులకు కల్లు సొసైటీలలో సభ్యులుగా చేర్చుకుంటున్నారని విమర్శలు కూడా ఉన్నాయి, సర్దార్ సర్వాయి పాపన్న కళ్ళలు కన్న ఆశయాలు నెరవేర్చుటకు ఆయన వారసులకు న్యాయం జరిగే విధంగా గౌడ కుల సంఘాలు పోరాటం చేయవలసిన సంఘాలు గౌడ కులాన్ని అడ్డం పెట్టుకొని చిన్నచిన్న రాజకీయ పదవులకు ఆశపడి ఆర్థికంగా లబ్ధి పొందడం కోసం కులాన్ని తాకట్టు పెడుతున్నారని అగ్రవర్ణాల జెండా మోస్తూ పాలేరు లు గా పనిచేస్తున్నారని పలువురు గౌడ సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తెలంగాణలో దాదాపు 160 గౌడ కుల సంఘాలు వివిధ రంగాలలో వివిధ పద్ధతులలో రకరకాల వేషాలతో పనిచేస్తున్నాయని కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం తమ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల సంఘాలను పెట్టుకొని ఒక వెలుగు వెలిగిన దాదాపు 50 మంది పేరుగాంచిన గౌడ నేతలు ప్రస్తుతం కనుమరుగైపోయిన సంగతి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని గౌడ్ అన్నలు కోరుతున్నారు, రోజు రోజుకు నైతిక





విలువలు దిగజారి పోవడం వల్ల గతంలో ఒక ఊపు ఊపిన గౌడ సంఘాల నాయకులు పూర్తిగా కనుమరుగై అడ్రస్ లేకుండా గల్లంతయ్యారు అనే విషయాన్ని కూడా ఈ రాష్ట్ర గౌడ సోదరులకు అందరికీ తెలిసిన విషయమని పలువురు అంటున్నారు, గ్రామస్థాయి కమిటీలనుంచి తాలూకా స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి కమిటీల పేరుతోన కుల సంఘాలను ఏర్పాటు చేసుకొని అధికార పార్టీలో ఉన్న నాయకులకు వంగి వంగి దండాలు పెట్టి తొత్తులుగా పనిచేస్తూ పాపన్న ఆశయాలకు తూట్లు పొడుస్తూ వెనకనుంచి బల్లెం లాగా పోటు పొడుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, సర్దార్ సర్వాయి పాపన్న ఆశించిన విధంగా రాజకీయంగా ఎదిగి అధికారం కోసం చైతన్యం కావాలని బహుజన కులాలను ఏకం చేస్తూ రాజకీయ ఆర్థిక సామాజిక విప్లవాత్మకమైన రంగాల్లో అభివృద్ధి సాధించిన అప్పుడే సర్వాయి పాపన్న ఆశయాలకు నిజమైన నివాళులు అందుతాయని పలువురు గౌడ్ అన్న లు అంటున్నారు, కానీ ప్రస్తుతం అలా జరగకుండా సర్దార్ సర్వాయి పాపన్న పేరు చెప్పుకొని ఆయన జయంతి, వర్ధంతి , వారోత్సవాల పేరుతోన ఆత్మీయ సమ్మేళనాల పేరుతోన విగ్రహాల ఏర్పాటు, గోడపత్రికలు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, తదితర పేర్లతోన కుల సంఘాలు తమ తమ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, గౌడ కుల సంఘాలుగా ఏర్పాటు అయిన కుల సంఘాలు వెనుకబడ్డ గౌడ కులస్తులను అన్ని రంగాల్లో ఆదుకోవడంతోపాటు నష్టాలు, కష్టాలు వచ్చినప్పుడు ముందుండి కాపాడుకోవాల్సిన బాధ్యత గల సంఘాల నాయకులు కులానికి వెన్నుపోటు పొడుస్తున్నారని అంతేకాక కేవలం కొంతమంది మాత్రమే గౌడ కుల సంఘాల పేరుతో రాజ్యమేలుతూ లబ్ధి పొందుతున్నారని కల్లు సొసైటీలలో కూడా రాజకీయ అవతారమెత్తి అసలైన గీతా కార్మికులకు నిరుపేద గౌడ కులస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఈ విషయం ఎప్పటినుంచో జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు గౌడ సంక్షేమ సంఘం మరియు రకరకాల గౌడ సంఘాల పేరుతో వెలిసిన సంఘాల నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని వచ్చే నెల ఆగస్టు 18న బహుజన నాయకుడు గౌడ ఆరాధ్య దేవుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మొక్కుబడిగా నిర్వహించి చేతులు దులుపుకోకుండా ఆయన ఆశయ సాధన కోసం అగ్రవర్ణాల బానిస డబ్బుకు చందాలకు లాలుచబడి వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలు చేయవద్దని పరువు గౌడ సోదరులకు చేస్తున్నారు, స్వచ్ఛందంగా గౌడ సోదరులు సంఘాలు సర్వాయి సర్దార్ పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పలువురు గౌడ



సోదరులు కోరుతున్నారు, రాష్ట్రంలో గీతా కార్మికుల కోసం నిరంతరం పనిచేయాలని చెట్టు మీద నుంచి కిందపడి మరణిస్తున్న గీతా కార్మికుల సంఖ్యను తగ్గించేందుకు సేఫ్టీ మోకులు అందరికీ అందజేయాలని మరణించిన ప్రతి గీత కార్మికుల కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,అదేవిధంగా రాత్రి పగలు తేడా లేకుండా చెట్లు బుట్టలు, కొండలు, విష సర్పాల మధ్య తిరుగుతున్న గీతా కార్మికులకు ద్విచక్ర వాహనాలు (మోపెడు) వాహనాలు వెంటనే అందరికీ అందజేయాలని పలువురు గీత కార్మికుల డిమాండ్ చేస్తున్నారు, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కాటమయ్య రక్షణ కవచాలు(కిట్లు) ప్రతి ఒక్కరికి అందజేయాలని రాష్ట్రంలోని మిగతా కార్మికులకు కల్లు సొసైటీలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని టి,ఎఫ్,టి లైసెన్సుల జారీ విషయంలో ఇతర కులస్తులకు ఇచ్చిన టి,ఎఫ్,టి, లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని పలువురు గౌడ సోదరుల డిమాండ్ చేస్తున్నారు, ఎలాంటి కండిషన్ లు షరతులు లేకుండా ఇబ్బందులు పెట్టకుండా ప్రతి ఒక్క గీత కార్మికునికి టి యఫ్ టి లైసెన్సులు జారీ చేయాలని, అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో కల్లు సొసైటీలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టి ప్రతి ఒక గౌడ కులస్తునికి సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవాలని లేనిపక్షంలో జరుగుతున్న అన్యాయాల పైన కల్లు సొసైటీల నియంత పోకడ వంటి అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడానికి గౌడ్ అన్నలు సిద్ధమైనట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు, గౌడ సంక్షేమ సంఘం పేరుతో నా మీద రూపాలలో వెలిసిన కుల సంఘాలు వెంటనే టి ఎఫ్ టి లైసెన్సులతోపాటు గీతా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కల్లు సొసైటీలలో పెత్తందారీ వ్యవస్థ దళారుల రాజ్యం ధనవంతులకు దక్కిన చోటు పేద గౌడనలకు ఎందుకు దక్కడం లేదని ఈ విషయంపై కుల సంఘాలు ఏం చేస్తున్నాయని పలువురు అన్ని అర్హతలు గల గౌడ్ అన్నలు ప్రశ్నిస్తున్నారు, దీనికి కుల సంఘాలుగా ఏర్పడ్డ వివిధ సంఘాలు నాయకులు గౌడ కులస్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్లు వస్తున్నాయి,

# బాలాజీ టెక్నో స్కూల్ లో కార్గిల్ విజయ దివస్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది

### 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో

### భారతదేశం ఘనవిజయాన్ని సాధించింది.

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట మండల్ లక్నపల్లి విలేజ్ లో బాలాజీ టెక్నో స్కూల్ విజయ్ దివాస్ డే ని పురస్కరించొని ప్రతి సంవత్సరము "కార్గిల్ విజయ దివస్" డే నిర్వహించడం జరుగుతుంది.






అదేవిధంగా బాలాజీ టెక్నో స్కూల్ లో ఎన్.సి.సి. పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో విద్యార్థులకు చిత్రలేఖన పోటీ నిర్వహించడం జరిగింది. వీర జవానుల యొక్క గొప్పదనాన్ని ఎన్.సి.సి విద్యార్థులు స్కిట్ రూపంలో ఆకట్టుకునేలా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలనీ, దేశానికి సేవ చేయాలని సందేశం ఇవ్వడం జరిగింది. ఎన్.సి.సి విద్యార్థుల రూపంలో దేశ సేవ చేయడానికి లభించిన అవకాశాన్ని గొప్ప అవకాశంగా భావించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ఎన్.సి.సి థర్డ్ ఆఫీసర్ ఎం.డి. రియాజుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



### నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు

### తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణంలోని శ్రీకరం కళ్యాణ మండపంలో సూర్య దినపత్రిక ఎడిటర్ – దళిత చైతన్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి సజ్జనరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

### పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

### రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేదు.....!



కురవి(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ మోగనున్న ఎన్నికల నగారా! గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఈ రోజు సీఎం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు అధికారులు పాల్గొన్నారు.మాలోత్ రమేష్ నాయక్ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కురవి మండలం ఇంచార్జిలి.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో భా.జ.పా ఆధ్వర్యంలో సంబరాలు



నందిగామ (గౌతమ్ న్యూస్): నిన్న జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతికి 15 వేల కోట్ల కేటాయించడంతో పాటుగా పోలవరం ప్రాజెక్టుని పూర్తిచేసే బాధ్యత కేంద్రం పూర్తిగా తీసుకుంటుందని హామీ ఇవ్వటం ఎర్రిపాలెం టు అమరావతి నంబూరు వరకు 56 కిలోమీటర్ల 2,500 కోట్ల ఖర్చుతో రైల్వే ప్రాజెక్టులు నిర్మాణం చేపడుతామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించడం ఈ నేపథ్యంలో నందిగామ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొ ర్లికొండ సీతారామయ్య. మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన మేలు ఆంధ్రప్రదేశ్ కి మంచి జరుగుతుందని ప్రజలందరికీ రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందని పిల్లల భవిష్యత్తు బాగుంటుందని మాట్లాడారు. పులిపాటి లక్ష్మణరావు. గంటా వెంకట్రావు. బండారు కేదార్నాథ్ శర్మ. కొత్త సాంబశివరావు. మునగంటి కామేశ్వరరావు. ఎర్ర గొర్ల లక్ష్మణ్. ఊటుకూరు సత్యనారాయణ గుప్తా. కేతేపల్లి ప్రసాదు. చిట్టెం వెంకటనారాయణ. ఉడత శ్రీధర్. కొత్త గోపీచంద్. పబ్బతి ప్రసాదు. వందేమాతరం అశోక్. చలమల కృష్ణ. కందుల మాధవరావు. మో రుమూరు శివ. స్వామి. మేకల రోజు. దామ కృష్ణ కుమారి. రమాదేవి. చింతొటి రవి. బుర్ర వెంకట్రావు. పాల్గొన్నారు

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 324వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ నాంపల్లి మల్లయ్య - సుజాత దంపతులకు కుమారుడు " నాంపల్లి రిషిక్ తేజ " పుట్టినరోజు సందర్భంగా " నాంపల్లి మల్లయ్య - సుజాత దంపతుల " సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 324వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి మల్లయ్య - సుజాత , నాంపల్లి రిషిక్ తేజ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మాతృమూర్తి కి నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



ఖానాపురం (గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలం అశోక నగరం గ్రామం లో ఉదయాక్షరం రిపోర్టర్, మోకుదెబ్బ డివిజన్ నాయకులు కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్ మాతృమూర్తి కీశే. కమలమ్మ దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది. కీశే. కమలమ్మ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జునూరి నరేష్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, కొండి రాము గౌడ్, బోడిగే నవీన్ గౌడ్, బండి రామ్ గౌడ్,అలాగే జర్నలిస్ట్ లు పోడేటి అశోక్, పిట్టల కుమార్, ఇబ్రహీం,కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కవితకు మరోసారి నిరాశే కస్టడీ పొడిగించిన అవెన్యూ కోర్టు



న్యూ ఢిల్లీ(గౌతమ్ న్యూస్): కవితకు మరోసారి నిరాశే మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించ డం లేదు. ఈడీ, సీబీఐ వద్ద బలమైన సాక్ష్యాలు ఉండడంతో కవిత బెయిల్ పిటిషన్లు తిరస్కర ణకు గురవుతున్నాయని. తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎమ్మెల్సీ కవిత జ్యుడీ షియల్ కస్టడీని పొడిగిస్తూ ఈరోజు మరోసారి ఉత్తర్వు లు జారీ ఇచ్చింది. సీబీఐ కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత వేసిన పిటిషన్ పై జులై 22న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది.

## 108 అంబులెన్స్ లో మహిళ సుఖ ప్రసవం



నిర్మల్ జిల్లా(గౌతమ్ న్యూస్): నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామానికి చెందిన గంగ సాగర అనే మహిళకు శుక్రవారం తెల్లవారు జామున పురిటినొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది గంగసాగర అనే మహిళను ఆసుపత్రికి తర లించే క్రమంలో మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో తరోడా గ్రామ సమీపంలో 108 సిబ్బంది అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేశారు. గంగ సాగర 3వ కాన్పులో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. మెరుగైన చికిత్స కోసం భైంసా ఆసుపత్రికి తరలించారు. మహిళకు సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడారంలో విషాదం ... వరుసగా పూజారుల మృత్యువాత.... మొన్న సమక్క ప్రధాన పూజారి..నేడు సారలమ్మ పూజారి

ములుగు(గౌతమ్ న్యూస్): మేడారం పూజారులు వరుసగా మృత్యువాత పడుతున్నారు. ఒకరి వెనుక ఒకరు చనిపోతున్నారు. మొన్నటిమొన్న సమక్క ప్రధాన పూజరి మల్లెల ముత్తయ్య మరణించగా.. నేడు సారలమ్మ పూజారి కాక సంపత్ మృతిచెందాడు. ములుగు జిల్లా సమ్మక్క -సారలమ్మ తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి కన్నెపల్లి గ్రామానికి చెందిన సారలమ్మ పూజారి కాక సంపత్ మృతి చెందారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సంపత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంపత్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకన్నాయి. కాగా, ఇటీవలే మేడారం సమ్మక్క దేవత ప్రధాన పూజారి మల్లెల ముత్తయ్య (50) కూడా అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.

# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం జరుగుతుంది బానోత్ వెంకట్ నాయక్

నర్సంపేట (గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని బానోతు వెంకట్ నాయక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారాని అన్నారు. గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో 2 13000 కోట్లు కేటాయిం చినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్నితప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం, ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరవకరానిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.



గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో కేవలం 20 కోట్లు మాత్రమే కేటాయించడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన గత పదేళ్లకాలంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క కొత్త పథకాన్ని ప్రకటించకపోగా కేంద్ర బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిందని ఆరోపించారు. సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు. ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదని రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయతీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్ళిస్తున్నదని అన్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టు లు -2024 జాబితా విడుదల

## 40 విభాగాలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 41 మంది ఎంపిక అవార్డుతో పాటు రూ.5వేల నగదు పురస్కారం




సోమాజిగూడ(గౌతమ్ న్యూస్): ప్రజాగళాన్ని తన కలంగా మార్చుకుని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన జర్నలిస్టులకు 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం', 'తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో 'ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు' అందజేస్తుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉత్తమ జర్నలిస్టు -2024 పురస్కార గ్రహీతల వివరాలను తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఎంతగానో సేవ చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు అండగా ఉంటే మరింత మేలు జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులకు ఇటువంటి పురస్కారాలు ఉత్సాహాన్ని కలిగిస్తాయని, బాధ్యతను పెంచుతాయన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అనం చిన్ని వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎంతోమంది ప్రతిభ కలిగిన జర్నలిస్టులు ఉన్నారన్నారు. సామాజిక స్పృహ, బాధ్యత కలిగిన జర్నలిస్టులకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా గొంతుక ప్రజాప్రతినిధుల గొంతుకగా మారితే సమాజం నష్టపోతుంది. అందుకే సామాజిక దృక్పథం కలిగిన నిఖార్సయిన జర్నలిస్టులను ఎంపిక చేసి సమాజానికి ఆదర్శవంతమైన జర్నలిజాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో భాగంగా వచ్చిన ధరఖాస్తులలో నుండి 40 విభాగాలలో 41 మంది జర్నలిస్టులను ఎంపిక చేసి ప్రకటించడం జరిగింది. త్వరలోనే ప్రముఖుల చేత ఈ పురస్కారంతో పాటు రూ.5వేల నగదు పురస్కారం కూడా అందజేయబోతున్నాం అని వివరించారు. రెండు రాష్ట్రాలలో ఎన్నికల కారణంగా కొంత ఆలస్యం జరిగిందన్నారు. తెలుగు జర్నలిస్టుల కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవాలను కూడా ప్రతీ ఏటా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గిలకత్తుల శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్చార్జి బాపట్ల కృష్ణ మోహన్, సుపర్ టీవీ న్యూస్ ఎండీ చుండూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు సురక్షితంగా ప్రసవించేలా తగు చర్యలు తీసుకోవాలి



ఖానాపురం(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాత శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ శుక్రవారం సందర్శించారు.గర్భిణీ స్త్రీలు అందరూ సురక్షితంగా ప్రసవించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం లు ఆశాలు ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ చేయించాలని ముఖ్యంగా వారికి జ్వరం మరియు ఇతర అనారోగ్య సమస్యలు లేకుండా వైద్యాధికారులకు చూపించాలని హెల్త్ చెకప్స్ సరైన టైంలో చేయించాలన్నారు. గర్భిణీ స్త్రీలలో హైరిస్క్ కేసులను గుర్తించి వైద్యాధికారుల దగ్గర పరీక్షలు చేయించి సుఖప్రసవం జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గర్భిణీస్త్రీలకు సంబందించిన రికార్డ్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ,హెల్త్ సూపర్వైజర్ దేవిక ఏఎన్ఎంలు జ్యోతి ,రమ్య హెల్త్ అసిస్టెంట్ భాస్కర్,రాంప్రసాద్ రెడ్డి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్..

### డిప్యూటీ సీఎం ఆదేశాలు



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఈ రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన కార్యాలయలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలోనే ఎల్ఆర్ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ఎల్ఆర్ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా టీమ్‌లను రూపొందించుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డెప్యుటేషన్ కింద తీసుకోవాలన్నారు.

# పునః సమీక్ష జరగాలి!




కొద్దివారాలుగా కొనసాగుతున్న వివాదం కీలక ఘట్టానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కళాశాలల్లో ప్రవేశం కోసం ఏటా జరిపే జాతీయస్థాయి పరీక్ష 'నీట్'లో అక్రమాలు జరిగాయన్న అంశంపై విచారణ చేస్తున్న దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నపత్రాల లీకైనమాట నిజమంటూనే, వ్యవస్థీకృతంగా భారీస్థాయిలో లీకులు జరగనందున పునఃపరీక్ష జరపాల్సిన అవసరం లేదని తేల్చే సింది. 'నీట్' వివాదంతో నెలన్నరగా నిద్ర లేని రాత్రులు గడుపుతున్న విద్యార్థులకూ, వారి తల్లితండ్రులకూ ఇది ఒకింత ఊరట, మరింత స్పష్టత. అభ్యర్థుల మానసిక ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని, దాదాపు 23 లక్షల మందికి పైగా హాజరైన పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అనుకోకపోవడం మంచిదే. అయితే పేపర్ లీకులు, ఒకదాని బదులు మరొక ప్రశ్నపత్రం ఇవ్వడం, ఒకరి బదులు మరొకరు పరీక్షలు రాయడం, నిర్ణీత కేంద్రాల నుంచి మునుపెన్నడూ లేనంత మంది టాపర్లుగా అవతరించడం – ఇలా 'నీట్' నిర్వహణలో ఈసారి వివిధ స్థాయుల్లో జరిగిన అవకతవకలు అనేకం. వీటన్నిటితో వ్యవస్థపై ఏర్పడ్డ అపనమ్మకాన్ని తొలగించడం ఎలా అన్నది ఇప్పుడు అతి పెద్ద ప్రశ్న. మొదట అసలు లోపాలు లేవని వాదించి, ఆనక తప్పుల్ని అంగీకరించినా కీలక చర్యలు చేపట్ట డానికి కార్యనిర్వాహక వ్యవస్థ వెనకాడడం చూశాం. చివరకు న్యాయవ్యవస్థ జోక్యంతో ప్రక్షాళన అవసరమనే అంశం చర్చకు వచ్చింది. సుప్రీమ్‌కోర్ట్ ఆదేశాలతో 'జాతీయ పరీక్షా సంస్థ' (ఎన్టీఏ) 'నీట్' పరీక్షా ఫలితాలను సవరించి, గురువారం ప్రకటించాల్సి వచ్చింది. భౌతికశాస్త్రంలో ఒక ప్రశ్నకు రెండు జవాబులూ సరైనవేనంటూ విద్యార్థులకు ఈ ఏటి పరీక్షలో గ్రేస్ మార్కులు కలిపిన ఘనత 'నీట్'ది. అత్యధిక సంఖ్యలో టాపర్లు రావడానికీ అదే కారణమైంది. సదరు వివాదాస్పద ప్రశ్నకు సరైన జవాబు ఒకటేనంటూ సుప్రీమ్ జోక్యం తర్వాత ఐఐటీ – ఢిల్లీ నిపుణుల సంఘం ఖరారు చేసింది. దాంతో అయిదేసి మార్కులు కోతపడి, దాదాపు 4.2 లక్షల మంది విద్యార్థుల మార్కులు మారాయి. జూన్ 4న తొలుత ఫలితాలు ప్రకటించినప్పుడు టాప్ స్కోరర్ల సంఖ్య 61 కాగా, ఇప్పుడీ వివాదాలు, విచారణలు, మార్పుల తర్వాత అది 17కు తగ్గింది. మార్కులు, దరి మిలా ర్యాంకుల్లో మార్పులతో తాజా జాబితాను ఎన్టీఏ విడుదల చేయాల్సి వచ్చింది. పునఃపరీక్షఉండదని కోర్ట్ తేల్చేయడంతో, సవరించిన ర్యాంకుల్ని బట్టి ఇప్పుడిక ప్రవేశాలు జరగనున్నాయి. ఎంబీబీఎస్ చదువు కోసం పెట్టిన ఈ దేశవ్యాప్త 'నీట్ – యూజీ' పరీక్షలు లోపభూయిష్ఠమనీ, మరీ ముఖ్యంగా స్థానిక విద్యార్థుల అవకాశాలకు హానికరమనీ రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి.

సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమైన 'నీట్' వద్దంటూ తమిళనాడు కొన్నేళ్ళుగా పోరాడుతుంటే, పశ్చిమ బెంగాల్ సైతం బుధవారం గొంతు కలిపింది. తాజాగా కర్ణాటక అసెంబ్లీ సైతం 'నీట్' వద్దని గురువారం బిల్లును ఆమోదించింది. సొంతంగా రాష్ట్రస్థాయి మెడికల్ ఎంట్రన్ టెస్ట్ పెడతామంటూ తీర్మానించింది. అది చట్టపరంగా సాధ్యమేనా, కేంద్రం, సుప్రీమ్ కోర్ట్ ఏమంటాయన్నది పక్కన పెడితే, 'నీట్' పట్ల పెరుగుతున్న అపనమ్మకం, రాష్ట్రాల్లో అసంతృప్తికి ఇది నిదర్శనం. అసలు ఒకప్పుడు ఎక్కడికక్కడ రాష్ట్రస్థాయి ప్రవేశపరీక్షలే ఉండేవి. దేశంలో వైద్యవిద్య చదవదలచిన పిల్లలు ప్రతి రాష్ట్రంలో పరీక్షలు రాసే ఈ శ్రమ, ఖర్చును తప్పించడం కోసం జాతీయస్థాయిలో అందరికీ ఒకే పరీక్ష 'నీట్'ను ప్రవేశపెట్టారు. మంచి ఆలోచనగా మొదలైనా, ఆచరణలో అది అవకతవకలకు ఆస్కారమిస్తూ, విద్యార్థుల్ని మరింత ఒత్తిడికి గురి చేసేదిగా మారడమే విషాదం. మళ్ళీ పరీక్ష జరపనక్కర లేదని సుప్రీమ్ ప్రకటించింది కానీ, అసలు తప్పులేమీ జరగలేదని మాత్రం అనలేదని గుర్తించాలి. ఇప్పటికైతే పాట్నా, హజారీబాగ్ – ఈ రెండుచోట్లా పేపర్ లీకైనట్టు కోర్టు నిర్ధరించింది. అలాగే, మరిన్ని వివరాలు తవ్వి తీసేందుకు సీబీఐ దర్యాప్తు కొనసాగుతుందనీ స్పష్టం చేసింది. విద్యార్థుల కౌన్సిలింగ్ వగైరా కొనసాగించవచ్చని అనుమతిస్తూనే, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఎదురవకుండా, పరీక్షల నిర్వహణ మరింత మెరుగ్గా ఎలా నిర్వహించాలన్న దానిపై మార్గదర్శకాలు రానున్నట్టు పేర్కొంది. అభ్యర్థుల బంగారు భవిష్యత్తు ఆధారపడిన పరీక్ష లపై ఎన్టీఏలో నిర్లక్ష్యం ఎంతగా పేరుకుందో ఇటీవలి 'నీట్', యూజీసీ– నెట్ వివాదాలే నిదర్శనం. పరీక్షా కేంద్రాల ఎంపిక మొదలు కీలకమైన పనిని బిడ్డింగ్‌లో అవుట్ సోర్సింగ్‌కు అప్పగించడం దాకా లోపాలు అనేకం. అసలు ముందుగా ఎన్టీఏను ప్రక్షాళన చేయాలంటున్నది అందుకే. 'నీట్' సంగతే తీసుకున్నా పెన్ను– పేపర్ల విధానం నుంచి కంప్యూటర్ ఆధారిత ఆఫ్‌లైన్ పరీక్షకు మారాలని నిపుణుల మాట. 'జేఈఈ'లో లాగా రెండంచెల పరీక్షా విధానం ఉండాలనే సూచనా వినిపిస్తోంది. సంపూర్ణ అధ్యయనం, సమగ్ర చర్చతో తగిన చర్యలు చేపట్టడం ఇక భవిష్యత్ కార్యాచరణ కావాలి. అసలు ఇవాళ దేశంలో అనేకచోట్ల చదువుల్లో పరీక్షా పత్రాల మొదలు పోటీపరీక్షల ప్రశ్నపత్నాల వరకు అన్నీ విపణిలో యథేచ్ఛగా లభిస్తున్న దుఃస్థితి. ఈ లీకుల జాడ్యాన్ని అరికట్టకపోతే ప్రతిభకు పట్టం అనే మాటకు అర్థం లేకుండా పోతుంది. రకరకాల పేపర్ లీకులతో తరచూ వార్తల్లో నిలుస్తున్న బిహార్ సైతం ఎట్టకేలకు లీకు వీరులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) బిల్లును అసెంబ్లీలో బుధవారం ఆమోదించింది. అన్నిచోట్లా ఇలాంటి కఠిన చట్టాలు అవస రమే. అయితే, అమలులో చిత్తశుద్ధి, అంతకన్నా ముందు ఆ చట్టాల దాకా పరిస్థితిని రానివ్వ కుండా లీకులకు అడ్డుకట్ట వేయడం ముఖ్యం. 'నీట్' పునర్నిర్వహణకు కోర్టు ఆదేశించకున్నా, తప్పులు జరిగాయని తేటతెల్లమైంది గనక మన పరీక్షా వ్యవస్థలు, విధానాలపై పునఃసమీక్ష, ప్రక్షాళనకు దిగాలి. అదీ పారదర్శకంగా జరగాలి. 'నీట్' లీకువీరులకు కఠిన శిక్షతో అందుకు శ్రీకారం చుట్టాలి.

## సెక్రటేరియట్‌లో ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



సచివాలయంలో ధరణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు.ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు.సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామన్నారు. ధరణి కమిటీ అధ్యయనం తర్వాత పూర్తి స్థాయి భూసమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్? ప్రవేశపెట్టిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ధరణి వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణిలో 35 లావాదేవీల మాడ్యూళ్లు, 10 సమాచార మాడ్యూళ్లతో క్షేత్రస్థాయిలో సమస్యలకు కొంత పరిష్కారం చూపించామని వివరించారు. సాక్షాత్తు హైకోర్టు ధరణిలోని ఎన్నో లోపాలను ఎత్తిచూపిందని భట్టి విమర్శించారు. ధరణి కమిటి తుది నివేదిక ఆధారంగా సమస్యలను పరిష్కారిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన బాలయ్య...



టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిందూపురం నుంచి పోటీ చేసిన బాలకృష్ణ బంపర్ మెజార్టీతో విజయం సాధించారు. హిందూపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట వంటిది. ముఖ్యంగా నందమూరి కుటుంబానికి అచొచ్చిన నియోజకవర్గం.టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, ఆయన తనయుడు హరికృష్ణ ఇక్కడ నుంచే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. వీరి తరువాత బాలకృష్ణ 2014,2019,2024 వరుస ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈసారి పార్టీ కూడా అధికారంలోకి రావడంతో బాలకృష్ణకు మంత్రి పదవి ఖాయమని అనుకున్నారంతా. అయితే సామాజిక సమీకరణాలు అడ్డు రావడంతో పాటు, టీడీపీతో కూడా బీజేపీ, జనసేన పార్టీలతో కలిసి అధికారం పంచుకోవాల్సి రావడంతో, బాలకృష్ణకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో ఆయన అభిమానులు పూర్తి నిరాశలో కూరుకుపోయారు. దీని కారణంగానే ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం బాలకృష్ణ అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయారనే వాదన తెర మీదకు వచ్చింది. అయితే తాజాగా ఆయన సన్నిహితులు అలాంటిది ఏమీ లేదని క్లారిటీ ఇచ్చారు. బాలకృష్ణ ఎప్పుడు కూడా పదవులపై ఆశలు పెట్టుకోలేదని, ఆయన మనస్తత్వం అలాంటి కాదని సన్నిహితులు చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో సినిమా షూటింగ్‌లకు బాలకృష్ణ గ్యాప్ ఇచ్చారని, ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావడంతో ,మధ్యలోనే ఆగిపోయిన షూటింగ్‌లను ఆయన పూర్తి చేస్తున్నారని బాలకృష్ణ సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్లే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేకపోయారనిబాలకృష్ణఅనుచరులువివరణ ఇచ్చారు.

## గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం
## అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన




అమరావతి: గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. "4,317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది. ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం. వ్యవసాయశాఖ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరదబాధితుల్ని పరామర్శించాలని ఆదేశించా. దిల్లీలో నీతిఆయోగ్ సమావేశం కారణంగా బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లలేకపోతున్నా. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశాలిచ్చాం" అని సీఎం తెలిపారు.

## యుపి కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ



లక్నో /సుల్తాన్‌పూర్ : పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎంపి-ఎమ్మెల్యే కోర్టు ఎదుట ఎదుట హాజరయ్యారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక న్యాయమూర్తి శుభం వర్మ ఇరుపక్షాల వాదనలు విన్నారు. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 12కి వాయిదా వేసింది. తదుపరి విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరుకానవసరం లేదని తెలిపింది. అనంతరం రాహుల్ తరపున న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా మీడియాతో మాట్లాడారు. పరువు నష్టం కేసుకు దారితీసే విధంగా ఎవరిపైనా తప్పుడు ప్రకటన చేయలేదని అన్నారు. తేలిగ్గా ప్రచారం పొందేందుకు ఈ కేసు దాఖలు చేశారని అన్నారు. అప్పటి బిజెపి అధ్యక్షుడిగా ఉన్న అమిత్‌షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 2018 ఆగస్టు 4న స్థానిక బిజెపి నేత విజరు మిశ్రా ఈ కేసు దాఖలు చేశారు. రాహుల్‌గాంధీ ఉదయం 11 గంటలకు కోర్టుకు రావడంతో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. కోర్టు ఎదుట భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు. రారుబరేలీ నుండి విమానంలో లక్నో చేరుకున్న రాహుల్ గాంధీ, రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్ వెళ్లారు.

## జంతర్ మంతర్ వద్ద నిరసన.. జగన్ తదుపరి ప్లాన్ ఏంటి



ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ తన పార్టీ క్యాడర్‌పై అధికార టీడీపీ నేతలు చేస్తున్న దాడులకు నిరసనగా జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 36 హత్యలు జరిగాయన్నారు. ఆశ్చర్యకరంగా, జగన్ నిరసనకు సమాజ్ వాదీ పార్టీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), టీఎంసీ, ఆప్, అన్నా డిఎంకె, జెఎంఎం, ఇండియన్ ముస్లిం లీగ్, వీసీకే పార్టీలు తమ సంఘీభావం తెలిపాయి. ఈ పార్టీలన్నీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో భాగమే. అయితే జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎవరూ కనిపించలేదు. ఈ నిరసన సమయంలో ఎన్డీయే పెద్దలు నరేంద్ర మోదీ లేదా అమిత్ షాపై జగన్ నోరు మెదపకపోవడం గమనార్హం. ప్రతిపక్షాలను ఎప్పుడూ టీడీపీ కూటమి అని సంబోధించారు. అదేవిధంగా బడ్జెట్‌ను ఆమోదించినప్పుడు కూడా ఆయన, ఆయన పార్టీ నేతలు బీజేపీని విమర్శించలేదు. ఇప్పుడు జగన్ ఇండియా కూటమిని ఎంచుకుంటారా లేక ఎన్డీయేను ఎంచుకుంటారా అనే చర్చ సాగుతోంది. ఆయన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతారా లేక భారత కూటమిలో చేరతారా జగన్‌కు జాతీయ స్థాయి నేతల మద్దతు అవసరం అయితే జగన్ ధర్నాకు బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.

# హంద్రీ-నీవాకు నీళ్లిచ్చేదెప్పుడు

**శ్రీశైలంలో కనీస మట్టం**
**854 అడుగులు దాటిన నీటి నిల్వ**
**ప్రాజెక్టులోకి 2 లక్షల క్యూసెక్కుల ప్రవాహం**
**జూలై ఆఖరుకు చేరుకున్నా నీటి ఎత్తిపోతను**
**ప్రారంభించని రాష్ట్ర ప్రభుత్వం**
**రాయలసీమలో వర్షాభావంతో నోళ్లు**
**తెరుచుకున్న జలాశయాలు, చెరువులు**
**తాగు, సాగునీటి కోసం ఇబ్బందులు**
**పడుతున్న ప్రజలు, అన్నదాతలు**
**మరోవైపు శ్రీశైలంలో 806.3 అడుగుల**
**నుంచే నీటిని తోడేస్తున్న తెలంగాణ**
**2019-24 మధ్య సామర్థ్యం కంటే**
**అధికంగా నీటిని తరలించిన గత ప్రభుత్వం**
**నిర్ణీత 40 టీఎంసీలు తరలించాలంటే**
**120 రోజులు ఎత్తిపోయాలి**
**ఆలస్యం చేస్తే తెలంగాణ దెబ్బకు నీరు**
**అందుబాటులో ఉండదంటున్న అధికారులు**
**గత ప్రభుత్వ తరహాలోనే 800 అడుగుల**
**నుంచే నీటిని తరలించాలంటున్న రైతులు**



అమరావతి : శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తెలంగాణ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నీటిని విడుదల చేస్తున్నా, మన రాష్ట్రంలోని హంద్రీ-నీవా ప్రాజెక్టు గురించి మాత్రం ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు. శ్రీశైలం ప్రాజెక్టులో గురువారం నాటికి నీటి మట్టం కనీస స్థాయికి అంటే 854 అడుగులకు పైగా చేరింది.. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి రెండు లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది.. కృష్ణా బోర్డు అనుమతి తీసుకోకుండానే ఎడమ గట్టు కేంద్రంలో తెలంగాణ జెన్‌కో విద్యుదుత్పత్తి చేస్తూ 31,784 క్యూసెక్కులను ప్రాజెక్టు నుంచి దిగువకు తరలిస్తోంది.. జూన్ 3 నాటికి శ్రీశైలం ప్రాజెక్టులో 806.3 అడుగుల్లో 32.19 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నీటి తరలింపు ప్రారంభించింది.. కానీ ఇప్పటికీ హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోయడంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం గమనార్హం. నైరుతి రుతు పవనాల ప్రభావం వల్ల రాయలసీమలోని అధిక ప్రాంతాల్లో చెదురుముదురు వర్షాలే కురిశాయి. హంద్రీ-నీవాలో అంతర్భాగమైన జలాశయాలు.. కాలువకు ఇరు వైపులా ఉన్న చెరువులు నీళ్లు లేక నోళ్లు తెరుచుకోవడం.. భూగర్భ జల మట్టం తగ్గిపోవడంతో తాగు, సాగునీటికి సీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా జూన్ 3 నుంచే తెలంగాణ సర్కార్ నీటిని తరలిస్తున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం హంద్రీ-నీవాకు నీటిని విడుదల చేయక పోవడంపై రైతులు మండిపడుతున్నారు. రాయలసీమపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో మరోసారి నిరూపితమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఐదేళ్లూ రాయలసీమ సస్యశ్యామలం

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 120 రోజుల్లో 40 టీఎంసీలను తరలించి ఉమ్మడి కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మంది దాహార్తి తీర్చి.. రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా రూ.6,850 కోట్లతో 2004లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించారు. 2009 నాటికే చాలా వరకు పనులు పూర్తవడంతో 2012-13 నుంచి హంద్రీ-నీవా ద్వారా రాయలసీమకు ప్రభుత్వం నీటిని తరలిస్తోంది. ప్రస్తుత డిజైన్ మేరకు హంద్రీ-నీవా ద్వారా 40 టీఎంసీలు ఎత్తిపోయాలంటే 120 రోజులపాటు రోజుకు 3,850 క్యూసెక్కుల చొప్పున నీటిని ఎత్తిపోయాలి. తెలంగాణ సర్కార్ ఎడమ గట్టు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీటిని తరలిస్తూ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటంతో 120 రోజులు నీరు నిల్వ ఉండని పరిస్థితి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక 60 రోజుల్లోనే 40 టీఎంసీలను తరలించేలా హంద్రీ-నీవా సామర్థ్యం పెంచే పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జూన్ రెండో వారం నుంచే 800 అడుగుల నుంచే నీటిని ఎత్తిపోయడం ద్వారా ఏటా సామర్థ్యం కంటే ఎక్కువ నీటిని తరలించి.. రాయలసీమలో చెరువులు, జలాశయాలను నింపారు. ప్రధాన కాలువ కింద, చెరువులు, జలాశయాల ఆయకట్టుతోపాటు భూగర్భ జల మట్టం పెరగడంతో రైతులు బోర్లు, బావుల కింద భారీ ఎత్తున పంటలు సాగు చేసి ప్రయోజనం పొందారు. దాంతో గత ఐదేళ్లూ సీమ సస్యశ్యామలమైంది.

### నాటి లానే నేడూ

రాష్ట్రంలో 2014-19 మధ్య అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం హంద్రీ-నీవాకు నీటి విడుదలపై మీనమేషాలు లెక్కించింది. నీటి తరలింపును ఆలస్యంగా ప్రారంభించడం వల్ల ఎన్నడూ సామర్థ్యం మేరకు అంటే ఏటా 40 టీఎంసీలు తరలించిన దాఖలాలు లేవు. నీటి తరలింపును ఆలస్యంగా ప్రారంభించడం.. ఆలోగా శ్రీశైలం నీటి మట్టం తగ్గిపోవడం వల్ల ఏటా సగటున 27.46 టీఎంసీలను మాత్రమే అప్పట్లో చంద్రబాబు సర్కార్ ఇవ్వగలిగింది. కానీ.. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక 2019-20, 20-21లో సామర్థ్యం కంటే అధికంగా నీటిని తరలించింది. 2021-22, 22-23లలో రాయలసీమలో భారీ వర్షాలు కురవడం.. చెరువులు నిండిపోవడం.. వరదలతో హంద్రీ-నీవా నీటి అవసరం పెద్దగా లేకపోయింది. 2023-24లో కృష్ణా బేసిన్‌లో తీవ్రమైన వర్షాభావంతో నీటి కొరత ఉన్నప్పటికీ.. హంద్రీ-నీవా ద్వారా 32.49 టీఎంసీలను తరలించి వైఎస్ జగన్ ప్రభుత్వం రాయలసీమ సాగునీటి సమస్య పరిష్కారంపై చిత్తశుద్ధిని చాటుకుంది. కానీ.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం మాత్రం హంద్రీ-నీవాకు నీటి విడుదలపై మళ్లీ మీనవేషాలు లెక్కిస్తోంది.

# నెత్తుటి పాలనపై రణభేరి!



'వెయ్యిమంది పాలకుల నిరంకుశాధికారం కూడా ఒక వ్యక్తిమాత్రుడి హేతువు ముందు దూదిపింజెలా కొట్టుకుపోతుంద'ంటాడు ఇటాలియన్ ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో గెలీలి. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన క్షణం నుంచి గూండా మూకల్ని మందలుగా వదుల్తూ హత్యలూ, విధ్వంసాలతో ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న టీడీపీ నేతృత్వంలోని అధికార ఎన్డీయే కూటమికి ఈ జ్ఞానం తలకెక్కే సమయం ఆసన్నమైంది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు వివిధ జాతీయ పార్టీల నాయకులు హాజరై మద్దతు తెలపడం, హింసాకాండపై ప్రదర్శించిన వీడియోనూ, ఛాయా చిత్రాలనూ చూసి దిగ్భ్రాంతి చెందటం దీన్నే చాటుతోంది. ఏపీలో ఇంత దారుణమైన పరిస్థితులున్నాయని ఇన్నాళ్లుగా తెలియదని సమాజ్‌వాదీ, ఉద్ధవ్ శివసేన, ఆప్, తృణమూల్, ఐయూఎంఎల్, అన్నా డీఎంకే, వీసీకే పార్టీల నేతలు ప్రకటించారు. ఒకటా రెండా... గత యాభై రోజులుగా రాష్ట్రంలో చిత్తూరు మొదలుకొని శ్రీకాకుళం వరకూ ఏదోమూల పాలకపక్ష మూకలు మారణహోమాన్ని సృష్టిస్తున్నాయి. నడిరోడ్లపై పట్టపగలు హత్యలకు పాల్పడుతున్నాయి. కత్తులు, కొడవళ్లు, గొడ్డళ్లు, రాళ్లతో ఇళ్లపైకి పోయి వీరంగం వేస్తున్నాయి. బుల్‌డోజర్లతో నివాసగృహాలను నేలమట్టం చేస్తున్నాయి. ఇంతవరకూ 36 మంది ప్రాణాలను పొట్టనబెట్టుకున్నాయి. 300 మందిపై హత్యాయత్నాలు, మొత్తంగా వెయ్యికి పైగా దాడులు జరిగాయి. వీరి ఆగడాలు తట్టుకోలేక దాదాపు 4,000 మంది స్వస్థలాలు విడిచిపోయారు. 30 మంది వరకూ బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఈ ముఠాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రిగా కూడా బాధ్యతలు వెలగబెడుతున్న ఆయన పుత్రరత్నం లోకేశ్ వెనకుండి ప్రోత్సహిస్తుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిమ్మకు నీరెత్తినట్టు మిగిలిపోయారు. పశ్చిమ బెంగాల్ వంటిచోట్ల జరిగిన స్వల్ప స్థాయి సంఘటనలకే కేంద్ర బలగాలను పంపి హడావిడి చేసిన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న అరాచకాలను చూసీచూడనట్టు వదిలేసింది. ఎన్డీయే వంచనా శిల్పం ఎంతటిదో చెప్పటానికి మంగళవారం నాటి ఉదంతాలు తార్కాణం. పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ పల్లెసీమల్లో, పట్టణాల్లో భూ యాజమాన్య హక్కులను నిర్ధారించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రాలకు సూచించారు. ఇంచుమించు అదే సమయంలో ఆ కూటమి నేతృత్వంలోనే ఉన్న ఏపీ ప్రభుత్వం గతంలో జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ బిల్లు ప్రవేశపెట్టింది. అంతకుముందు ఎన్నికల ప్రచారఘట్టంలో సైతం ఈ చట్టంపై టీడీపీ, జనసేన అధినేతలు అవాకులూ చవాకులూ మాట్లాడుతుంటే బీజేపీ గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది. రాజకీయాల్లో కనీస నైతిక విలువలు పాటించాలన్న స్పృహలేని ఇలాంటి పార్టీలు పాలన చేజిక్కించుకోవటం మన ప్రజాస్వామ్య ప్రారబ్ధం. 'సూపర్ సిక్స్' పేరుతో ప్రజానీకాన్ని వంచించి, ఎన్నికల సంఘాన్ని చెప్పుచేతల్లో పెట్టుకుని సాధించిన గెలుపును చూసి బలుపని భ్రమపడుతున్న కూటమి నేతలు ఇంతవరకూ వాగ్దానాల అమలు ఊసెత్తడం లేదు. వాటి సంగతేం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఫలితాలు వెలువడుతుండగానే ప్రారంభమైన దాడులను కొనసాగించి జనం దృష్టి మళ్లించకపోతే తమకు రాజకీయ మనుగడ లేదన్న నిర్ణయానికొచ్చి ఈ రాక్షసకాండకు తెరలేపారు. వినుకొండలో పట్టపగలు అందరూ చూస్తుండగా టీడీపీ కార్యకర్త జిలానీ వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్త రషీద్‌ను కత్తితో నరికి చంపితే కనీసం ప్రాథమిక దర్యాప్తు కూడా జరపకుండా పల్నాడు జిల్లా ఎస్పీ వ్యక్తిగత కక్షలే ఈ హత్యకు కారణమని ప్రకటించారు. ఇలాంటి అధికారుల కారణంగానే మారణాయుధాలతో రౌడీ మూకలు రెచ్చిపోతున్నాయి. ఈ హింసాత్మక వాతావరణం పర్యవసానంగానే పసిపిల్లలు మొదలుకొని అనేకమందిపై అత్యాచారాలు సాగుతున్నాయి. హత్యలు జరుగుతున్నాయి. ఆడ పిల్లలపై ఎవరు అకృత్యాలకు పాల్పడినా వెంటనే వచ్చి వాలతానని, దుండగులను పట్టి బంధి స్తామని ఎన్నికల ప్రచార సమయంలో పెద్ద కబుర్లు చెప్పిన పవన్ పత్తాలేరు. దాడులకు, హత్యలకు పాల్పడుతుంటే సాధారణ ప్రజానీకం భయపడి వాగ్దానాలపై తమను నిలదీయటానికి సాహసించరని కూటమి పాలకులు భ్రమపడుతున్నట్టుంది. ఢిల్లీ ధర్నాలో సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ చెప్పినట్టు బుల్డోజర్ పాలన ఎల్లకాలం సాగదు. యూపీలో ఈ తరహా పాలనే సాగిస్తున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో జనం గట్టిగా బుద్ధి చెప్పారు. కాస్తయినా ఇంగితజ్ఞానం ఉంటే గతం కన్నా తాము మెరుగైన పాలన అందిస్తున్నామని నిరూపించుకోవటానికి కృషి చేయాలి. సకాలంలో హామీలు నెరవేర్చి ప్రజల మన్ననలు పొందాలి. కానీ జరుగుతున్నదంతా అందుకు భిన్నం. బడులు తెరిచి నెల్లాళ్లయినా ఇంతవరకూ 'అమ్మకు వందనం' లేదు. సాగుబడి మొదలై నెల కావస్తున్నా'రైతు భరోసా' జాడలేదు. నిరుద్యోగులకు నెలకు రూ. 3,000, మహిళలకు నెలకు రూ. 1,500,ఇంటింటికీ మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కబుర్లు ఎటు పోయాయో తెలియదు. తెల్లారిలేస్తే మారణకాండే పాలకులకు నిత్యకృత్యమైంది. ఇలాంటి ప్రభుత్వానికి కనీసం ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతిక హక్కుంటుందా? కేంద్రం కళ్లు తెరవాలి. ఈ అరాచకానికి అడ్డుకట్ట వేయాలి. ఉపేక్షిస్తే సర్వోన్నత న్యాయస్థానంతో చెప్పించుకునే స్థితి వస్తుందని గుర్తించాలి.

# జనరంజకమైన బడ్జెట్!

ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ సారి 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన-నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, ఆవిష్కరణలు, సంస్కరణలు...

### లాంటి తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నారు..

కేంద్ర ప్రభుత్వం వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపింది. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఉద్యానవన పంటలు, కూరగాయలు పండించే రైతులకు కేంద్రం వరాలు కురిపించింది. అలాగే నాలుగు కోట్ల యువతకు ఉపాధే లక్ష్యంగా బడ్జెట్‌లో పలు బడ్జెట్‌లో పలు ప్రతిపాదనలను ప్రతిపాదించింది. కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారికి ఈపీఎఫ్‌ఓ పథకం అమలు, 20 లక్షల మంది యువత కోసం సరికొత్త కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పించడం లక్ష్యంగా నిర్దేశించడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఈ మేరకు 1000 నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు

### సంకీర్ణ ప్రభుత్వం ఉండటంతో..

సంకీర్ణ ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఈ సారి బడ్జెట్‌లో సముచిత కేటాయింపులు దక్కాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం. అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని




నిధులు, పోలవరానికి పెద్దపీట.. త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విశాఖ- చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని ప్రకటించింది. బిహార్‌లో జాతీయ రహదారులకు 20 వేల కోట్లు, వరద నివారణకు, సాగు కార్యక్రమాలకు రూ.11వేల కోట్లు కేటాయింపుని ప్రకటించింది. వరద నివారణకు అస్సాం, హిమాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక నిధులతోపాటు ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధికి పెద్దపీట వేశారు. కాశీ తరహాలో గయ అభివృద్ధి 'బిహార్ రాజిరి జైన్ ఆలయాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక, టూరిజం కేంద్రంగా నలందా అభివృద్ధి ప్రత్యేక హోదా తెరపైకి రానీకుండా రాష్ట్రాలకు లబ్ధి చేకూరే విధంగా రాబడిని పెంచుకునేందుకు పలు పథకాలకు నిధుల కేటాయింపు ఆ రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుంది.

### మహిళా సాధికారత దిశగా..

ఈ బడ్జెట్‌లో కేంద్రం మహిళలకు, బాలికలకు పెద్దపీట వేసింది. వీరికి లబ్ధి చేకూరేలా ఏకంగా రూ. 3 లక్షల కోట్లు కేటాయించడం పనిచేసే మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, వర్కింగ్ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం హాస్టళ్లను ఏర్పాటు చేయనుంది. ఉపాధి, నైపుణ్యం, సూక్ష చిన్న మధ్య తరహా వ్యాపార సంస్థలతో పాటు ప్రధాన రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి దేశంలోని 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం ఈ నాలుగు రంగాలపై దృష్టి సారించనుంది.

### మందుల ధరల తగ్గింపు..

మొబైల్ ఫోన్ల దిగుమతి సుంకాన్ని 15 శాతానికి తగ్గించడం వల్ల మొబైల్ ఫోన్ల ధరలు తగ్గనున్నాయి. ఔషధాలకు దిగుమతి సుంకం నుంచి నుంచి మినహాయింపు ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు వినియోగించే మందుల ధరలు తగ్గనున్నాయి. అలాగే వైద్య పరికరాలపై దిగుమతి సుంకం తగ్గించడంతో రోగ నిర్ధారిత పరీక్షల వ్యయం తగ్గనుంది. మరోవైపు బంగారం, వెండిపై దిగు మతి సుంకం 6 శాతానికి తగ్గించడం వల్ల బంగారం, వెండి ధరలు తగ్గనున్నాయి. అలాగే ఆదాయ పన్ను శ్లాబుల్లో స్వల్ప మార్పులు ప్రకటించడం వ్యక్తిగత ఆదాయ పన్ను విషయంలో వేతన జీవులకు కొంత ఊరట. పర్యావరణ, శాస్త్ర సాంకేతిక రంగాల కేటాయింపులు దేశాభివృద్ధికి ఉత్ప్రేరకాలు. మిత్ర ధర్మాన్ని పాటిస్తూ, రానున్న కాలంలో దేశ పురోభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ రైతన్నకు చేయూతనిస్తూ, మహిళా సాధికారత దిశగా అడుగులేస్తూ ఉపాధికి ఊతమిస్తూ పరిశ్రమలకు , కార్మి కుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ శాస్త్ర సాంకేతిక విద్యా వైద్య పర్యావరణ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించే విధంగా కేటాయింపులు చేస్తూ అభివృద్ధి సంక్షేమం సమతుల్యత పాటిస్తూ ప్రవేశపెట్టిన 2024-25 (8 నెలల పూర్తి) బడ్జెట్ జనరంజమనే చెప్పాలి.